
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 228 విశాఖపట్నం, 23 జూన్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## 44 లక్షల తల్లుల ఖాతాల్లో సీఎం జగన్ నిధులు



ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. నవరత్నాల్లో కీలకమైన అమ్మఒడి నిధులకు ముహూర్తం ఖరారు చేసారు. సీఎం జగన్ ఈ నెల 28న కురుపాం లో పర్యటించనున్నారు. అక్కడ జరిగే సభలో పాల్గొని ఈ ఏడాది అమ్మ ఒడి నిధులు విడుదల చేయనున్నారు. దాదాపు 44 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ 15 వేలు చొప్పున నిధులు జమ కానున్నాయి. అర్హుల జాబితాను ప్రకటించారు. ఇప్పటికే మూడు సార్లు ఈ నిధులను విడుదల చేసిన సీఎం..నాలుగో విడత ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

**28న అమ్మఒడి నిధుల విడుదల** : ముఖ్యమంత్రి జగన్ మానసపుత్రిక అమ్మఒడి నిధులు ఈ నెల 28న విడుదల చేయనున్నారు. నవరత్నాల అమల్లో భాగంగా ప్రతీ ఏటా విద్యా అమ్మఒడి నిధులను సీఎం జగన్ విడుదల చేస్తున్నారు. అందులో భాగంగా అర్హులైన లబ్దిదారుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయి.

ఈ రోజు లబ్ధిదారుల జాబితా సిద్దం చేసారు. విద్యార్థులకు 75 శాతం హాజరుతో పాటుగా ప్రభుత్వం నిర్దేశించిన నిబందనలకు అనుగుణంగా ఎంపికైన 43,96,402 మంది తల్లుల ఖాతాల్లో అమ్మఒడి నిధులు జమకానున్నాయి. ఉమ్మడి విజయనగరం జిల్లా కురుపాం నియోకవర్గంలో సీఎం జగన్ జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొంటారు. నిధుల విడుదలతో పాటుగా బహిరంగ

(మిగతా 2లో)

### ఎంవీవీ సత్యనారాయణ (ఎంపీ) కుటుంబీకుల కిడ్నాప్ కేసులో

## మరో ఐదుగురు అరెస్టు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంపీ కుటుంబీకుల కిడ్నాప్ కేసులో మరో ఐదుగురుని పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేసినట్టు గురువారం వెలుగులోకి వచ్చింది. సినిమా తరహాలో నగరంలో సంచలనం సృష్టించిన ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు శరణ్, భార్య జ్యోతి, స్నేహితుడి జీవీలను పాత నేరస్తుడు హేమంత్ కుమార్, రౌడీ షీటర్ రాజేష్, ఇళ్ల దొంగ ఎర్రోళ్ల సాయి కలిసి కిడ్నాపప్పు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ కిడ్నాప్ వ్యవహారంలో నిందితులు రూ. కోటి 75 లక్షలు), బంగారు). ఆభరణాలం కాజేయగా, కోటికి పైగా నగదును అప్పటికే

(మిగతా 2లో)

## "షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ" ఉన్నత స్థాయి సమావేశం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కిరీట్ ప్రేమ్‌జీభాయ్ సోలంకి అధ్యక్షతన, బిజెడి ఎంపీ నిరంజన్ బిషి రిక్రూట్‌మెంట్ మరియు పదోన్నతిలో ఎస్‌సి & ఎస్‌టిలకు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడం, తగిన ప్రీ రిక్రూట్‌మెంట్

(మిగతా 2లో)

## ఇమ్రాన్‌ఖాన్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ల జారీ

### అవినీతి కేసులో ఇమ్రాన్ అరెస్ట్ తర్వాత రెచ్చిపోయిన మద్దతుదారులు



**ఇస్లామాబాద్** : పాకిస్థాన్ తెహ్రీక్-ఈ-ఇన్సాఫ్ (పీటీఐ) చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. అవినీతి కేసులో ఇమ్రాన్ అరెస్ట్ తర్వాత దేశవ్యాప్తంగా అల్లర్లు చెలరేగాయి. మే 9న జరిగిన ఈ అల్లర్లకు సంబంధించిన రెండు కేసుల్లో కోర్టు ఇమ్రాన్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. ఇమ్రాన్‌ఖాన్, పీటీఐ నేతలపై మే 10న పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

(మిగతా 2లో)

## ఏయూ ను సందర్శించిన ఇరాక్ దేశస్తులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇరాక్ దేశ విద్యమంత్రిత్వ శాఖ ఇంగ్లీష్ లాంగ్వేజ్ కరికులం విభాగాధిపతి, ఏయూ పూర్వ విద్యార్థిని హింద్ ఫరూక్ ఆలీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థిగా వర్సిటీ అభివృద్ధి జరుగుతున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఫరూక్ ఆలీని సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### సుపారీ వ్యవహారంలోనే

## రౌడీషీటర్ హత్య



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం ఊడేరు రహదారిపై గురువారం ఉదయం వెలుగు చూసిన రౌడీషీటర్ రాజాన కన్నబాబు అలియాస్ పంతులు (34) హత్య ఇటు అనకాపల్లి జిల్లాతో పాటు అటు విశాఖ సిటీ పరిధిలోనూ సంచలనం రేపుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 14కేసుల్లో నిందితుడిగా ఉన్న కన్నబాబు తాజాగా ఓ సంఘటనలో సుపారీ గ్యాంగ్‌తో చేతులు కలిపి తెరవెనుక కీలక పాత్ర పోషించడంతోనే హత్య జరిగిందని తెలుస్తోంది. అనకాపల్లిలోని గాంధీనగర్‌లో తన తల్లితో కలిసి ఉంటున్న కన్నబాబు అనేక కిడ్నాప్‌లు, భూదందాలు, సెటిల్మెంట్ కేసుల్లో విశాఖలో రెండేళ్ల క్రితం వరకూ సంచలనాలు రేపాడు. 2021లో నగర బహిష్కరణకు గురైన ఆయన అనకాపల్లి రూరల్ పరిధిలో హత్యకు గురి

(మిగతా 2లో)

## దేశ ప్రగతికి కారణం వినియోగదారులే : కోటక్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినియోగదారులు చెల్లిస్తున్న పన్నుల కారణంగానే దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నట్లు ముంబై నగర లోక్‌సభ సభ్యులు మనోజ్ కోటక్ ప్రకటించారు. గురువారం ఉదయం నగరంలోని రాక్‌డేల్ హోటల్‌లో వ్యాపార వర్గాలతో బీజేపీ నేతలు చర్చావేదిక నిర్వహించారు. ఈ వేదికకు అధ్యక్షత వహించిన నగర భాజపా అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి హాజరైన వాణిజ్య ప్రముఖులను స్వాగతిస్తూ భాజపా పార్టీ తొమ్మిదేళ్ల సుపరిపాలనలో ప్రతీ ప్రాంతంలోనూ వివిధ వర్గాల ప్రజలతో పార్టీనేతలు సమావేశమై వారివారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకొని కేంద్రప్రభుత్వానికి నివేదిస్తున్నారని, వీటన్నింటినీ క్రోడీకరించి కేంద్రప్రభుత్వం మరింత మెరుగైన పరిపాలనను అందిస్తుందని అన్నారు. హాజరైన వ్యాపారవేత్తలు నిర్మొహమాటంగా కేంద్రప్రభుత్వ విధానాలపైన మరియు తాము ఎదుర్కొంటున్న సమస్యలపైన స్పష్టమైన అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు చొరవ తీసుకొని ఏర్పాటు చేసి, మనోజ్ కోటక్‌ను ఆహ్వానించారని అన్నారు. ఈ సమావేశంపై జీవీఎల్ నరసింహారావు మరింత వివరణను ఇస్తూ జీఎస్టీ, ఆదాయపు పన్ను, బ్యాంకులతో వ్యవహారాలు తదితర కేంద్రప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలపై వర్తకులు ప్రత్యక్షంగా అనుభవిస్తున్న సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని అలాగే సంతృప్తికరమైన అంశాలు ఉంటే వాటిని కూడా తెలపాలని కోరారు.




వర్తకుల ప్రశ్నలకు సమాధానాలిస్తున్న ఎంపీ మనోజ్ కోటక్

సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీధరాల సుధాకర్ మాట్లాడుతూ జీఎస్టీ విధానం ఎంతో సుఖవంతంగా ఉందని, వాణిజ్య పన్నుల పేరుతో జీఎస్టీ ప్రవేశానికి ముందు అధికారులు వివిధ రకాల దాడులు చేసి వర్తకులను ఇబ్బందులకు గురి చేసేవారని ప్రస్తుతం అటువంటి సమస్య లేదని అన్నారు. ఇటీవల కాలంలో కొన్ని నకిలీ సంస్థలు వివిధ ప్రదేశాలలో లెక్కలలో చూపని గోడౌన్లు, వ్యాపారాలు నిర్వహిస్తూ పట్టుబడ్డాయని వీటిని సాకుగా చూపి మళ్లీ వర్తకులపై దాడులు చేసే విధానాన్ని అమలు చేయబోతున్నట్లు వదంతులు వెల్లువెత్తుతున్నాయని, అదే జరిగితే వర్తకులు అనేక ఇబ్బందులకు గురి అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. మనోజ్ కోటక్ దీనికి జవాబిస్తూ సరళీకృత పన్ను విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, గతనెలలో జీఎస్టీ వసూళ్లు రెండులక్షల కోట్లు దాటడం రికార్డుగా నమోదైందని, ఇప్పట్లో దాడులు వంటి కొత్త విధానాలు అమలులోకి రావని, భవిష్యత్తులో కూడా అలాంటి భయాలు అవసరం లేదని అన్నారు. ప్రజలు ఎంత నిజాయితీగా పన్నులు చెల్లిస్తున్నారో అంతే నిజాయితీగా వర్తకులు కూడా వాటిని ప్రభుత్వానికి జమ చేయవలసిన బాధ్యత ఉందని, ఇటువంటి పన్నుల కారణంగానే దేశంలో అనేక రకాల ప్రగతి సాధించగలుగుతున్నామని అన్నారు.

మనదేశం మొబైల్ తయారీ రంగంలో నేడు రెండవ స్థానంలో ఉందని, త్వరలోనే చైనాను అధిగమించి ప్రథమ స్థానంలోకి చేరుకుంటుందని, మన దేశ మొబైల్ ఉత్పత్తులు విస్తృతంగా ఎగుమతి అవుతున్నాయని అన్నారు. అలాగే పారిశ్రామిక రంగంలో తీసుకువచ్చిన మార్పులు దేశపరిశ్రమలను ఆరోగ్యకరంగా పరోగమించేందుకు పనికి వచ్చాయని దేశ ఆర్థిక వ్యవస్థ రెండింతలు అభివృద్ధి సాధించిందని, దేశంలో విమానాశ్రయాలను రెట్టింపు చేశామని ప్రస్తుతం భారతదేశంలో 148 విమానాశ్రయాలు ఉన్నాయని జాతీయ రహదారుల పొడవు 93వేల కిలోమీటర్లకు పెరిగిందని తొమ్మిదేళ్లలో దాదాపుగా రెట్టింపు ప్రగతి స్వతంత్ర భారతంలో బీజేపీ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. ఉక్కు ఉత్పాదనలో ప్రపంచంలో భారత్ రెండవ స్థానంలో ఉందని ఎగుమతుల్లో అలాగే ఆటోమొబైల్ రంగంలో ఐదవ స్థానంలో ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు.

తొమ్మిదేళ్ల సుపరిపాలనలో సామాన్యులకు 9కోట్ల గ్యాస్ కనెక్షన్లు, మరెన్నో ఉచిత గృహాలు అందించామని, భవిష్యత్తులో సాధారణ ప్రజలకు విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పన రంగాలలో మరెన్నో ప్రయోజనాలు సమకూర్చేందుకు భాజపా ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, ప్రజలు చెల్లించే పన్నులే ప్రగతిలో సాక్షాత్కరిస్తున్నాయని అన్నారు.

జీవీఎల్ నరసింహారావు మొత్తం కార్యక్రమాన్ని సమన్వయపరుస్తూ వర్తకుల ప్రశ్నలకు తృప్తికరమైన సమాధానాలు లభింపచేశారు. ఆటోనగర్‌లో గల స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇనిస్టిట్యూట్ విషయంలో తగినంత పరిశీలన చేసి చిన్నతరహా పరిశ్రమల వారికి సాంకేతిక సహకారం, శిక్షణ లభించేలా చేస్తామని అన్నారు. వర్తకులు తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని, ఎటువంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పలువురు వర్తకులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించగా పార్టీస్థాయిలో వారికి తగిన సహకారం అందించేందుకు కృషి చేయాలని స్థానిక నాయకులకు జీవీఎల్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, స్టీల్ అథారిటీ డైరెక్టర్ కాశీ విశ్వనాథ రాజు, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ వర్మ, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్ శివారు ఇబ్రహీంపట్నంలోని గురునానక్ కాలేజీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. యూనివర్సిటీగా గుర్తింపు రాకముందే రూ. లక్షల ఫీజు తీసుకుని, అడ్మిషన్లు ఇచ్చారంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎన్ఎస్యూఐ నాయకులు ఆందోళనకు దిగారు. కాలేజీ లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో సీఐ అస్వస్థతకు గురయ్యారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## శానిటేషన్ సెక్రటరీల అక్రమ సస్పెన్షన్స్ రద్దు చేయాలి

చెత్తపై యూజర్ చార్జీలు వసూలు చేయలేదని, ఉద్యోగులను అక్రమంగా సస్పెన్షన్స్ చేయటాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కెఎస్వి కుమార్ ఖండిరచారు. చెత్తపన్ను ఇంటిపన్నులో ఒక భాగం. కనుక ప్రజలు ఇంటిపన్ను కట్టి, చెత్త పన్ను కట్టడాన్ని తిరస్కరిస్తున్నారు. చెత్తపన్ను వసూళ్ళకు టార్గెట్ పెట్టి ఉద్యోగులను బలిచేయడం అమానుషం. జివియంసి కమీషనర్ గారి చర్యలను సిఐటియు ఖండిస్తున్నది.

జివిఎంసి పరిధిలోని వార్డు సచివాలయ పర్యావరణ, శానిటేషన్ సెక్రటరీలపై జివిఎంసి అధికారులు ఏకపక్షంగా తీసుకుంటున్న చర్యలను ఉపసంహరించకపోతే సిఐటియు ప్రత్యక్షపోరాటానికి వెళ్ళుతున్నదని హెచ్చరిస్తున్నాం. తప్పు చేయని వారిని శిక్షించటం న్యాయ సూత్రాలకు వ్యతిరేకమైనది.

తక్షణం అక్రమంగా సస్పెన్షన్ చేసిన వార్డు సచివాలయ పర్యావరణ, శానిటరీ సెక్రటరీలను విధుల్లోకి తీసుకోవాలి. మహిళా వార్డు పర్యావరణ శానిటరీ సెక్రటరీల సమస్యలు పరిష్కారం చేయాలి. వెంటనే వార్డు సచివాలయ శానిటరీ, పర్యావరణ సెక్రటరీలతో చర్చలు జరిపి వారి సమస్యలు న్యాయబద్ధంగా పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోన్నది.

## చెన్నై సహా తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న భారీ వర్షాలు

గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తమిళనాడులో చాలా ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికే అక్కడ పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో, నేడు కూడా తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి.

ముఖ్యంగా చెన్నైలో భారీ వర్షపాతం నమోదైంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. నగరంలో చాలాప్రాంతాల్లో రవాణాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వెల్లూరు జిల్లాలోనూ భారీ వర్షాలు కురిశాయి. దాదాపు గంటకు పైగా ఏకధాటిగా కురిసిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై నీరు ప్రవహించింది.

కాగా, నైరుతి రుతుపవనాలపై ఐఎండీ తాజా అప్ డేట్ వెలువరించింది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో రుతుపవనాలు క్రమంగా విస్తరిస్తున్నాయని, నేడు ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక, ముంబయి మహానగరంపై నైరుతి రుతుపవనాల ప్రభావం వచ్చే వారం ఉండొచ్చని అంచనా వేసింది.

# కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ వాకౌట్ చేస్తుంది : కేజ్రీవాల్

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా వ్యూహాలు రచించేందుకు విపక్ష కూటమి భేటీ కావడానికి ఒకరోజు ముందు కాంగ్రెస్ పార్టీకి... ఆమ్ ఆద్మీ పార్టీ గట్టి షాకిచ్చింది. కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కలిసి రాకపోతే రేపు పాట్నాలో జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి తాము గైర్హాజరవుతామని ఆమ్ ఆద్మీ పార్టీ అల్టిమేటం జారీ చేసింది.



పాట్నా విపక్షాల సమావేశంలో కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే, ఆమ్ ఆద్మీ పార్టీ సమావేశం నుండి వాకౌట్ చేస్తుందని ఆ పార్టీ వర్గాలు చెప్పినట్లు ఏఎన్ఐ ట్వీట్ చేసింది.

గతంలో కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రం ఆర్డినెన్స్ బిల్లుపై చర్చ జరపాలని కోరుతూ పలు రాష్ట్రాల బీజేపీయేతర నేతలకు లేఖ రాశారు.

ఈ ఆర్డినెన్స్‌ను తీసుకురావడం ద్వారా కేంద్రం దేశ రాజధాని ఢిల్లీలో ప్రయోగాలు చేసిందని, ఇది విజయవంతమైతే, బీజేపీయేతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఆర్డినెన్స్‌లను తీసుకువచ్చి, ఉమ్మడి జాబితాలోని అంశాలకు సంబంధించిన రాష్ట్రాల అధికారాలను లాక్కుంటుందని కేజ్రీవాల్ జూన్ 20 నాటి లేఖలో పేర్కొన్నారు.

2024 లోక్ సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీష్ కుమార్ శుక్రవారం పాట్నాలో భేటీ నిర్వహిస్తున్నారు. కేంద్రం మే 19న ఢిల్లీలో రాజ్యసభలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ బిల్లును ఎలా తప్పించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరగాలని కేజ్రీవాల్ డిమాండ్ చేస్తున్నారు.

ఢిల్లీలో గ్రూప్-ఎ అధికారుల బదిలీ, పోస్టింగ్ కోసం అథారిటీని రూపొందించడానికి కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా వివిధ పార్టీల మద్దతును పొందేందుకు కేజ్రీవాల్ బిజెపియేతర పార్టీల నాయకులను సంప్రదించారు. తద్వారా పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చినప్పుడు ఓడించాలని కేజ్రీవాల్ చెబుతున్నారు.

# సచివాలయ ఉద్యోగులపై నిర్భంద చర్యలు ఆపాలి

జివిఎంసి సచివాలయ ఉద్యోగులపై రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నిర్భందచర్యలకు పూనుకుంది. చెత్తపై యూజర్స్ ఛార్జీలు ప్రజల నుండి వసూలు చేయలేదని సచివాలయంలోని పర్యావరణ, శానిటేషన్ సెక్రటరీలపై సస్పెన్షన్ విధించారు. ఇది పూర్తి అప్రజాస్వామ్యం. ఉద్యోగులపై నిర్భంధం ప్రయోగించిన ఏ ప్రభుత్వమూ బ్రతికిబట్ట కట్టలేదు. తక్షణమే సదరు ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని భవిష్యత్‌లో ఇటువంటి నిర్భంధ చర్యలకు పాల్పడవద్దని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

చెత్తపన్ను వసూలు చట్ట విరుద్ధం. ఆస్థిపన్నులోనే చెత్త సేకరణ పన్ను వుంది. అదనంగా మేమెందుకు చెల్లించాలని ప్రజల ప్రశ్న. ప్రశ్నించడమే కాదు. ప్రజలు తిరస్కరించారు. ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని బెదిరించడం, పెన్షన్స్ నుండి చెత్తపన్ను కట్ చేయడం వంటి నిర్భంద చర్యలకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ప్రతిఘటించారు.

ప్రజల ప్రతి ఘటనకు ప్రభుత్వం వెనక్కి తగ్గి సచివాలయాల ఉద్యోగుల మీద పడింది. బలవంతపు వసూళ్ళకు టార్గెట్స్ విధించింది. పూర్తి చేయని వారిని వేధిస్తోంది. ఈ ఒత్తిడికి తట్టుకోలేక గతంలో ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నా రన్న అంశం ప్రజల ముందుకు వచ్చింది. ఇపుడు మరోసారి ఉద్యోగులపై వేధింపులకు, సస్పెన్షన్లకు పాల్పడుతున్నారు.

ప్రభుత్వం, అధికారులు చేయాల్సింది ఉద్యోగులను వేధించడం కాదు. చట్ట విరుద్ధ చెత్తపన్నును వెంటనే రద్దు చేయాలి. లేని పక్షంలో ప్రజలకు సమయం వస్తున్నది. సరైన గుణపాఠం చెపుతారు. సచివాలయ ఉద్యోగులపై నిర్భంధం, అక్రమ సస్పెన్షన్లు ఆపకపోతే ఉద్యోగులకు మద్దతుగా ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆందోళన చేయక తప్పదని హెచ్చరిస్తున్నాము.

శుక్రవారం 23-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

పంచాంగం

**తిథి : శు. చవితి ప. 02.02**
**నక్షత్రం : ఆశ్లేష రా. 02.16**
**వర్జ్యం : ప. 01.51 ల 03.37**

## జగన్నాథస్వామి రథం లాగే జాలర్లకు 5వేల రూపాయలు ఎమ్మెల్యే వాసుపల్లి వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 165సంవత్సరాలనుండి వంశపారపర్యంగా శ్రీశ్రీశ్రీ జగన్నాథస్వామి వారి రథం లాగే జాలర్లకు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఎమ్మెల్యే చిరుకానుక అందజేశారు.

గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో టౌన్ కొత్త రోడ్ ఏరియాలో ఈ నెల 19నుండి 30తేదీ వరకు శ్రీ శ్రీ శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్ర మహొత్సవాల్పో భాగంగా తే 19-06-2023దీ న ఆలయం నుండి టర్నర్ చౌల్ట్రీ కల్యాణ మండపం వరకు గత 165సంవత్సరాలనుండి నుండి జాలర్ల వంశీయులు వంశపారపర్యంగా ఆనవాయితీగా రథం లాగుతూ శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందుతున్నారు ఈ సందర్భంగా వారి శ్రమను గుర్తించి లివిశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధుల నుండి 5,000/- లు చిరుకానుక అందజేశారు.

# సీటు రాదని తెలిసినా నాన్న కోరిక మేరకు మెడికల్ ఎంట్రన్స్ రాశాను: బాలకృష్ణ



తెలుగు రాష్ట్రాల్లో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సకు, సేవాభావానికి చిరునామాగా నిలుస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ, యువ హీరోయిన్ శ్రీలీల, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, మహిళా క్రికెటర్ ప్రణవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం నేపథ్యంలో, బాలకృష్ణ బసవతారకం ఆసుపత్రిలో కొత్త పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. మా అమ్మ బసవతారకం కోరిక మేరకు ఆసుపత్రి ఏర్పాటు చేశారని వెల్లడించారు.

ఆసుపత్రి కోసం కొన్ని కొత్త పరికరాలు తీసుకువచ్చామని తెలిపారు. బసవతారకం ఆసుపత్రి దేశంలోనే రెండో ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రిగా నిలిచిందని బాలకృష్ణ సగర్వంగా చెప్పారు. తమకు సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు వివరించారు.

తనను వైద్యుడిగా చూడాలని తన తండ్రి ఎన్టీఆర్ కోరుకున్నారని, దాంతో మెడికల్ ఎంట్రన్స్ కూడా రాశానని బాలయ్య వెల్లడించారు. సీటు రాదని తెలిసినా నాన్న మాట కాదనలేక రాశానని వివరించారు. తనకు క్రీడలంటేనే ఎక్కువ ఆసక్తి అని తెలిపారు. వైద్యుడ్ని కాకపోయినా బసవతారకం ఆసుపత్రికి చైర్మన్ ను అయ్యానని చమత్కరించారు. అయితే తాను ఎదుటి వ్యక్తిని చూడగానే అతడు మనసు చదివేస్తానని, తాను కూడా సైకియాట్రిస్ట్ నే అని సరదాగా అన్నారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించారు. ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## 44 లక్షల తల్లుల ఖాతాల్లో సీఎం జగన్ నిధులు

సభలో ప్రసంగిస్తారు.

అర్హుల జాబితా ఖరారు : అమ్మఒడి అర్హుల జాబితాను ఆన్ లైన్ లో ఉంచటంతో పాటుగా స్థానిక సచివాలయాల్లోనూ లబ్దిదారుల జాబితా అందుబాటులో ఉంచనున్నారు. అమ్మఒడి పథకం కింద మూడేళ్ల కాలంలో ఏపీ ప్రభుత్వం రూ.19,617 కోట్లు అందించింది. గత ఏడాది ఒకటి నుండి ఇంటర్ వరకు చదువుతున్న 82,31,502 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ 43,96,402 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,595 కోట్ల రుపాయలను ముఖ్యమంత్రి బ్యాంకు ఖాతాలకు జమ చేసారు.

ఈ సారి అదే స్థాయిలో ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అమ్మఒడి పథకంలో తొలి ఏడాది తల్లులకు రూ.15 వేలు జమ చేసారు. గత ఏడాది నుంచి అమ్మఒడి కింద ఇచ్చే రూ 15 వేల నుంచి పాఠశాల..టాయిలెట్ల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ 2వేలు మినహాయిస్తోంది.

ఒక్కొక్కరి ఖాతాలో రూ 13 వేలు : టెన్త్ తర్వాత ఇంటర్‌లో చేరే వారికి పథకం కొనసాగుతుందని ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఐటీఐ, పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీల్లో చేరే వారికి విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు వర్తిస్తాయని, వారికి అమ్మఒడి ఉండదని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. కుటుంబ ఆదాయం రూ 12 వేలు, గ్రామాల్లో రూ 10 వేల లోపు ఉండే వారిని ఈ పథకంలో అర్హులుగా చేర్చారు.

ఆదాయపన్ను చెల్లించేవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్లు అమ్మఒడికి అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్ కాకుండా పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ వంటి కోర్సుల్లో చేరేవారికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తారు.

## ఎంవీవీ సత్యనారాయణ (ఎంపీ) కుటుంబీకుల కిడ్నాప్ కేసులో

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**దీంతోపాటు ప్రధాన నిందితులు:** వెంకట్, హేమంత కుమార్, రౌడీషీటర్ రాజేషు పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా.. ఈ కేసులో మరో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఇళ్ల దొంగ ఎర్రోళ్ల సాయితో పాటు ప్రధాన నిందితులకు బాధితుల నుంచి నగదు చలామణి చేసిన బాలాజీ, ఆనంద్, గోవర్ధన్, చిన్న సాయిని అదుపులోకి తీసుకొని, కోర్టులో హాజరు పరిచి, జైలుకు తరలించారు. ఈ ఐదుగురు కిడ్నాప్ వ్యవహారంలో డబ్బులు చేరవేయడంలో సంబంధం.. ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు మిగతా లో.. చెబుతున్నారు. కిడ్నాప్ డబ్బులతో బంగారం కొనుగోలు చేసిన రౌడీ షీటర్ రాజేష్ తల్లి, సోదరి, హేమంత్ ప్రియురాలు శుభాలక్ష్మిని ఎపోలీసులు ప్రస్తుతానికి విచారిస్తున్నట్లు తెలిసింది. వీరిని కూడా అరెస్టు చేయనున్నట్టు తెలిసింది.

## "షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ" ఉన్నత స్థాయి సమావేశం

అందించడం, సర్వీస్ ట్రైనింగ్‌లో ప్రీ ప్రమోషన్ వంటి అంశాలను లేవనెత్తారు. ఎస్సి & ఎస్టి ఉద్యోగులు, ఎస్సి & ఎస్టిల ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో త్రైమాసిక సమావేశాన్ని నిర్వహించడం, వెబ్‌సైట్‌లో 200 పాయింట్ల రిజర్వేషన్ రోస్టర్‌ను ఉంచడం, నకిలీ కుల సర్టిఫికేట్ కలిగిన ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగించడం, ఎస్సి & ఎస్టి అభ్యర్థులకు ప్రత్యక్ష నియామకం మరియు ప్రమోషన్‌లలో రాయితీ మరియు సడలింపు అందించడం, ఎస్సి & ఎస్టిల కోసం ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా బ్యాక్‌లాగ్‌ల ఖాళీని భర్తీ చేయడం, ఎస్సి & ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘాల ఆఫీస్ బేరర్‌ల కోసం ప్రత్యేక సిఎల్, టిఎ & డిఎ అందించడం, ఎస్సి & ఎస్టి సెల్ ద్వారా ఎస్సి & ఎస్టి ఉద్యోగుల ఫిర్యాదుల ఫిర్యాదుల పరిష్కారం, ఎస్సి నియామకాన్ని వేగవంతం చేయడం ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీలు, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీల వంటి ఆర్థిక సంస్థల్లో ఎస్సి & ఎస్టి కమ్యూనిటీల సంక్షేమం కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను అందించడానికి కారుణ్య మైదానంలో & ఎస్టి వివేక్ జోషి సెక్రటరీ ఫైనాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎంపీ తీగిరాల అదనపు సెక్రటరీ ఫైనాన్స్, ఎం.కె. బన్సాల్ ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ, టేబుల్స్ పాండే మేనేజింగ్ డైరెక్టర్, దినేష్ భగత్ జోనల్ మేనేజర్, ఆర్.కె. దూబే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎల్ఐసి యొక్క సిఎల్ఓ, సుచితా గుప్తా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క మధుస్మిత జెనా జిఎం, సత్యజిత్ త్రిపాఠి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క సిఎస్ రాధిక జిఎం, ఆర్ఆర్ సింగ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఎకె సక్సేనా జిఎం. సమావేశంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.

## ఇమ్రాన్‌ఖాన్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ల జారీ

పాక్ అధికార పార్టీ ముస్లిం లీగ్ నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ కార్యాలయంపైనా, ఓ కంటెయినర్‌పైనా దాడి చేసి నిప్పు పెట్టిన ఆరోపణలపై రెండు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో లాహోర్ యాంటీ టెర్రరిజం కోర్టు (ఏటీసీ) న్యాయమూర్తి అబెర్ గుల్ ఖాన్ ఈ వారెంట్లు జారీ చేశారు. ఈ కేసుల్లో ఇమ్రాన్‌తో పాటు మరో ఆరుగురు పార్టీ నేతలను వెంటనే అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని పోలీసులను ఆదేశించారు.

## సుపారీ వ్యవహారంలోనే

కాకముందు కూడా రూ.70లక్షలు సుపారీ తీసుకుని ఓ వ్యక్తిని హత్య చేసేందుకు బేరం కుదుర్చుకున్నాడనే ఆరోపణలపై రెండు జిల్లాల పోలీసులు ఆరా తీస్తున్నారు. సెటిల్‌మెంట్ ఫెయిలవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నప్పటికీ అదే కనుక జరిగితే మరో పేరొందిన వ్యక్తి ఈ రౌడీషీటర్ కన్నబాబు చేతిలో హత్యకు గురయ్యేవాడని అనుమానిస్తున్నారు. సుపారీలు నడపడంలో కన్నబాబు ఆరితేరినవాడని, ఆయినంతగా పక్కా ప్రణాళికలు రచించకపోయినప్పటికీ కన్నబాబు వెనుక మాత్రం అనేక మంది హస్తం ఉంటుందని మాత్రం అనుమానిస్తున్నారు. ఆరిలోవలోని ఓ కారు కొనుగోలు విషయంలో ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న తగాదాకు సంబంధించి కన్నబాబు పాత్రపై పోలీసులు తీవ్రంగా స్పందిస్తూ అప్పట్లో రిమాండ్‌కు పంపించారు. అంతేకాకుండా పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో కన్నబాబుపై రౌడీషీట్ తెరవగా ఆరిలోవ పీఎస్ పరిధిలో గంజాయి, హత్యాయత్నం కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నాడు. దీంతో అనకాపల్లి రూరల్ పరిధిలో జరిగిన తాజా హత్య కూడా ఇప్పుడు కలకలం రేపుతోంది. అనకాపల్లి పరిధిలోనే నివాసముంటున్నప్పటికీ విశాఖలోనే ఇప్పటికీ సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని, సుపారీ విషయంలోనూ ఇప్పుడు తేడాలు రాబట్టే ఆయన హత్యకు గురయ్యాడని, విశాఖ సిటీ పరిధిలో ఆయనెవరివరితో ఇటీవల సంభాషించారోననే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. 2021లో పెందుర్తిలో కన్నబాబుపై ఉన్న రౌడీషీట్‌ను అనకాపల్లికి పోలీసులు బదిలీ చేశారు. ఆయన విశాఖతో దాదాపు సంబంధాలు తెంచేసుకున్నాడని పోలీసులు చెబుతున్నప్పటికీ ఆ సుపారీ గ్యాంగ్ ఎవరనే విషయమై గోప్యంగా దర్యాప్తును ముమ్మరం చేస్తున్నట్టు తెలిసింది.

**మద్యం బాటిళ్లతోనే చంపేశారా?**

కన్నబాబు హత్య జరిగిన తీరు చూస్తుంటే ఊరవతల మరి కొందరితో కలిసి బుధవారం అంతా కలిసి మద్యం సేవించారని, మద్యం మత్తులో జరిగిన గొడవ కారణంగానే ప్రత్యర్థి వర్గం కన్నబాబును చంపేసి ఉంటుందని అనకాపల్లి రూరల్ పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో మద్యం బాటిళ్లు కనిపించడంతో ఈ హత్యకు కూడా అవే కారణమని చెబుతున్నారు. అంతే కాకుండా సుపారీ ఫెయిలవ్వడంతో తాము అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తాన్ని తిరిగిచ్చేయాలని అవతలి వర్గం డిమాండ్ చేసిందని, కానీ కన్నబాబు ఆ మొత్తాన్ని అప్పటికే ఎక్కడో ఓ రహస్య ప్రాంతానికి తరలించేసి ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడ్డాడని చెబుతున్నారు. కన్నబాబును అనకాపల్లి రూరల్ పీఎస్ పరిధిలో చంపేసినప్పటికీ విశాఖ సిటీతో ఆయనకున్న పరిచయాల నేపథ్యంలో రెండు జిల్లాల పోలీసులూ గోప్యంగా వివరాలు ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా అనకాపల్లి పరిధిలోనూ కన్నబాబు పలు సెటిల్మెంట్లకు పాల్పడ్డాడని, వాటి చరిత్ర తెలుసుకుంటే ఈ హత్య వెనుక ఎవరెవరి ప్రమేయం ఉందో ఇట్టే తెలిసిపోతుందని పోలీసులు భావిస్తున్నారు.

మద్యం మత్తులో జరిగిన గొడవ కారణంగానే ప్రత్యర్థి వర్గం కన్నబాబును చంపేసి ఉంటుందని అనకాపల్లి రూరల్ పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో మద్యం బాటిళ్లు కనిపించడంతో ఈ హత్యకు కూడా అవే కారణమని చెబుతున్నారు. అంతే కాకుండా సుపారీ ఫెయిలవ్వడంతో తాము అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తాన్ని తిరిగిచ్చేయాలని అవతలి వర్గం డిమాండ్ చేసిందని, కానీ కన్నబాబు ఆ మొత్తాన్ని అప్పటికే ఎక్కడో ఓ రహస్య ప్రాంతానికి తరలించేసి ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడ్డాడని చెబుతున్నారు. కన్నబాబును అనకాపల్లి రూరల్ పీఎస్ పరిధిలో చంపేసినప్పటికీ విశాఖ సిటీతో ఆయనకున్న పరిచయాల నేపథ్యంలో రెండు జిల్లాల పోలీసులూ గోప్యంగా వివరాలు ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా అనకాపల్లి పరిధిలోనూ కన్నబాబు పలు సెటిల్మెంట్లకు పాల్పడ్డాడని, వాటి చరిత్ర తెలుసుకుంటే ఈ హత్య వెనుక ఎవరెవరి ప్రమేయం ఉందో ఇట్టే తెలిసిపోతుందని పోలీసులు భావిస్తున్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 23-06-2023


## పన్ను ఆదా అంటే ఏమిటి ?

కేంద్రప్రభుత్వం ఆదాయపు పన్నులో కొన్ని సౌలభ్యాలను ప్రవేశపెట్టింది. పన్నుచెల్లించేవారు జీవిత బీమా చేస్తే ఒక లక్షా యాభైవేల రూపాయల ప్రీమియం చెల్లించవలసిన పన్నులో మినహాయించేలా అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడుతోంది. జీవిత బీమా అనేది గడచిన నాలుగు దశాబ్దాలుగా చాలా కుటుంబాలను నిలబెట్టింది. కుటుంబ యజమాని ఏ విధంగా మరణించినా వారి కుటుంబాలకు జీవిత బీమా ఆలంబనగా నిలుస్తోంది. అంతేగాక ఏటా లక్షా యాభైవేల రూపాయలు పొదుపు చేసుకున్న (గతంలో ఈ పరిమితి ఒకలక్ష వరకే ఉండేది) వ్యక్తి ఇరవై ఏళ్ల కాలపరిమితి అనంతరం సుమారు యాభై లక్షల రూపాయలు వడ్డీ మరియు బోనస్‌తో సహా తిరిగి పొందే అవకాశం ఈ పథకంలో ఇమిడి ఉంది.

గృహ నిర్మాణం లేదా కొనుగోలు విషయంలో కూడా ఆదాయపుపన్నులో కొంతభాగం మినహాయింపు సౌకర్యాన్ని కూడా కేంద్రప్రభుత్వం కల్పించింది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని పన్నును ఆదా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో చాలామంది ఒకటికి మించిన గృహాలు కొనుగోలు చేస్తున్నారు. పన్ను ద్వారా మిగిలేది పది పైసలైతే తొంభై పైసలు తీసుకున్న అప్పు ద్వారా వడ్డీ రూపేణా వారు చెల్లిస్తున్నారు. ఈ పథకం వలన నిర్మాణ రంగం విశేషంగా అభివృద్ధి చెందింది. ప్రధానమంత్రి ఆవాసన పథకం క్రింద లబ్ధిదారులకు గృహ రుణంలో మూడులక్షల రూపాయల సబ్సిడీ కూడా అందిస్తున్నారు. ఫలితంగా గ్రామాలలో కూడా అపార్ట్‌మెంట్లు సరసమైన ధరలకు లభిస్తూ లక్షలాది మంది గృహ యజమానులయ్యారు. ఒకటి కంటే ఎక్కువ గృహాలు కేవలం పన్ను ఆదాచేయడానికి కొనుగోలు చేసినవారిలో చాలామందికి ప్రస్తుతం అనేక సమస్యలు వేధిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తూ ఇలా రెండు లేదా మూడు ఇళ్లు కొనుగోలు చేసినవారు చాలామంది వాయిదాలు చెల్లించలేక అవస్థలకు గురి అవుతున్నారు. ఒక అంచనా ప్రకారం విశాఖ నగరంలో ఒక ప్రధాన బ్యాంకులో ఇలా గృహరుణాలు చెల్లించలేక నిరర్థక ఆస్థుల జాబితాలో చేరినవారిసంఖ్య 33వేలకు పైగా ఉంది. అన్ని బ్యాంకులు లెక్కచూసుకుంటే ఈ సంఖ్య 70వేలకు పైబడుతుందని ఒక గృహరుణ సంస్థ అధికారి వ్యక్తిగతంగా తెలియజేశారు. వివిధ కారణాలతో, ఆశలతో, ఊహలతో ఈ విధంగా ఇళ్లు కొనుగోలు చేసినవారు నష్టానికి తిరిగి అమ్ముదామన్నా కొనేవారు అంతగా లేరు.

గతంలో ప్రజలవద్ద విరివిగా పెద్దనోట్లు అందుబాటులో ఉండేవి. 500 మరియు 1000 నోట్ల రద్దు తరువాత నోట్ల విచ్చలవిడి చలామణి తగ్గిపోయింది. రకరకాలుగా తెలివితేటలతో డబ్బు సంపాదించేవారికి ఆదాయమార్గాలు తగ్గిపోయాయి. నగదు చలామణి విశేషంగా అందుబాటులో ఉన్నప్పుడు ఇటువంటి గృహాలను వడ్డీ వ్యాపారులే చాలామంది చౌకగా కొనుగోలు చేసి అనంతరం మంచి ధరకు అమ్ముకునేవారు. ఇప్పుడు వారి వద్ద నగదు లేకపోవడం, నల్లధనాన్ని దాచుకోలేక ఇప్పటికే అనేకచోట్ల బినామీ పేర్లతో ఆస్థులు కొనుగోలు చేసి ఉండడం, వాటిని అమ్ముదామంటే కొనేవారు లేకపోవడం మరొక సమస్యగా మారింది. రియల్‌ఎస్టేట్ వ్యాపారం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. దాదాపుగా యాభై శాతం మధ్యతరగతి ప్రజలు సొంతగృహాలు ఇప్పటికే కొనుగోలు చేసి ఉండడం, సాధారణ ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోవడం, మధ్యతరగతి మరియు వృత్తి పనివారల ఆదాయం ఎప్పటికప్పుడే ఆవిరైపోతూ ఉండడం వంటి కారణాల వలన గృహాల కొనుగోలుపై ప్రజలలో ఆసక్తి తగ్గిపోయింది. ఆదాయపు పన్నుశాఖ నిఘా కూడా ఈ రంగానికి కొంత మాత్రంలో అడ్డుగా నిలుస్తోంది.

పన్నును చెల్లించకుండా మొత్తం ఆదా చేసుకుందామనే దుర్బుద్ధి చాలామందిని తప్పుడు మార్గాలలలో పెట్టుబడులు పెట్టిస్తోంది. అంతిమంగా వీరికి ఏమి మిగలదని తెలుసుకోలేక అనవసరపు వ్యయప్రయాసలకు ఎగబడుతున్నారు. కొన్ని ప్రైవేటు రంగ బీమా కంపెనీలైతే "సేవ్ ట్యాక్స్, పన్ను ఆదా చేయండి" అంటూ ప్రకటనలు కూడా ఇస్తున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే పన్ను చెల్లించే వారిని ఇది తప్పుత్రోవ పట్టించడమే. పన్ను చెల్లించాలని ప్రజలలో ఉండే ఆకాంక్షను మళ్లించి దానిని ఆదా చేసుకోమని చెప్పడం సమంజసం కాదు. ఆదాయపు పన్నుశాఖ గతంలో ప్రకటనల ద్వారా వివిధ రకాలుగా పన్నుచెల్లింపుదారులకు ఎంతో స్పష్టత కల్గించేది. గడచిన ఐదారేళ్లుగా వారు బహుశా ఖర్చులు ఆదా చేస్తున్నామనుకుంటున్నారేమో గాని ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. పూర్తిగా పరిజ్ఞానం లేని వివిధ పన్ను సలహాదారులు ప్రజలకు కొన్నిచోట్ల నష్టాలు కూడా కల్గిస్తున్నారు. ఇంటర్నెట్ ద్వారా అనేక సరళీకృత విధానాలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెబుతున్నప్పటికీ ప్రచారలోపం కారణంగా ప్రజలు వాటిని అర్థంచేసుకోలేకపోతున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటనల విషయంలో పునరాలోచించుకోకపోతే పథకాల మరియు వెసులుబాట్ల సౌలభ్యాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకోలేరు.

## షుగర్, బి.పి ఉన్న వారిని గుర్తించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలి



**విజయనగరం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నిర్వహిస్తున్నపుడు వచ్చిన ప్రతి ఒక్కరికి బి.పి, షుగర్, కాన్సర్ వంటి వ్యాధులు గుర్తించి వారి వివరాలను ఆయా యాప్ లలో అప్లోడ్ చేయాలనీ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురు వారం డి.ఎం.హెచ్. ఓ డా. ఎస్.భాస్కర రావుతో కలసి వైద్యాధికారుల తో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో గర్భిణీల, బాలింతల, కిషోర బాలలకు హిమోగ్లోబిన్ పరీక్షలు, ఎన్ సి డి సి డి సర్వే, మాతా శిశు మరణాలు తదితర అంశాల పై పి.హెచ్.సి వారీగా సమీక్షించారు.

ఫామిలీ ఫిజషయన్ కార్యక్రమం అనంతరం డేటా నమోదు కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గాలని, 9 నెలల్లో ఒక్క సారైనా గర్భిణీలకు తప్పనిసరిగా మొత్తం బాడీ పరీక్షలు జరపాలని సూచించారు. గర్భిణీలకు, బాలింతలకు రెగ్యులర్ గా రక్త పరీక్షలు జరిపి అనీమియా రాకుండా తగు వైద్యం అందించాలని సూచించారు. గర్భిణీలు పుట్టింటింటికి వెళ్లినా వారిని మోనిటర్ చేయాలని , తద్వారా మాతా శిశు మరణాలు తగ్గించాలని తెలిపారు.

## వైసిపి ప్రభుత్వ తీరు అద్వానం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విశాఖ పట్టణాన్ని దోచుకోవడం దాచుకోవడమేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు విమర్శించారు. వైసిపి ప్రభుత్వం విజయసాయిరెడ్డిని ఉత్తరాంధ్ర సామంత రాజుగా నియమించినప్పటి నుండి ఒక ప్రణాళిక ప్రకారం విశాఖపట్నం ను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు అన్నారు. గంగవరం పోర్టును 646 కోట్లకు అదానీ గ్రూపుకి అమ్మేశారని,విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టేసారని,కలెక్టర్ ఆఫీస్, ప్రభుత్వ కార్యాలయాల భూములు, తాకట్టు పెట్టి అప్పు తెచ్చారని,వైజాగ్ నడిబొడ్డున ఉన్న 150 ఏళ్ల నాటి వాల్తేర్ క్లబ్ ని మింగాలని చూసారని దాని యజమాని కోర్ట్ కి వెళ్లి వైసీపీ ప్రభుత్వానికి చెంపదెబ్బ వేశారని, వెంకటరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రాజధాని లేదు కాబట్టి వైజాగ్ ని దేశానికే గంజాయి రాజధాని గా చేశారని విమర్శించారు. విశాఖపట్నం మణిహారం రుషికొండ ని నామరూపాలు లేకుండా బోడిగుండు చేసి కోర్టు వివాదంలో ఉంచారని అన్నారు వైసిపి వాళ్లు కొట్టేసిన విపరీతమైన విలువ కలిగిన కొన్ని భూములు వివరాలు,బే పార్క్, ఎన్సిసి భూములు,దసపల్లా భూములు, హయగ్రీవ, రాడిసన్ బ్లూ, సి బి సి ఎన్ సి భూములు, రామానాయుడు స్టూడియో లో యాభై ఎకరాలు భూములను నిభందనలు అతిక్రమించి కొట్టేసారని వెంకటరావు అన్నారు.వీటన్నిటిలో లేఔట్ లు వేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారని, విశాఖపట్నం ఎంపీ ఎం. వి.వి సత్యనారాయణ ఇక్కడ నేను వ్యాపారం చేయలేను హైదరాబాద్ వెళ్ళిపోతాను అంటున్నాడంటే దోపిడీ తీవ్రత ఎంత ఉందో తెలుస్తుందని అన్నారు.ఒకప్పుడు దేశంలోనే ప్రశాంత నగరంగా వైజాగ్ కి పేరుండేది. నేడు అది కాస్త క్రైమ్ నగరమైందని గత ఏడాది 35 హత్యలు జరిగాయని ఈ సంవత్సరం 15 హత్యలు నమోద అయ్యాయని భవిష్యత్తులో విశాఖ ఎలా ఉంటుందోనని భయాందోళనలో ప్రజలు ఉన్నారని ఇక జగన్ సెప్టెంబర్ లో కాపురం పెడితే ఇక నరకమేనని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారని వెంకటరావు అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ కుప్పిలి జగన్ పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే యాదవుల సంక్షేమానికి పెద్దపీట

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యాదవులను అన్ని విధాల అభివృద్ధి చేయడమే కారుండా రాజ్యాధికారంలో వాటా కల్పించడం కోసం కృషి చేసిన పార్టీ తెలుగుదేశం మాత్రమేనని వీసీ యాదవ సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమసంగం కన్వీనర్ ఎర్రసాని నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం రింగురోడ్డులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ సబ్బి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ. టీడీపీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు యాదవ రార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఐదేళ్లలో రూ. 278కోట్లు ఖర్చుచేశారన్నారు. అదేవిధంగా పశు సంవర్ధకశాఖ ద్వారా రూ.398 కోట్లతో సహరారసంఘాల

ఆధ్వర్యంలో జీవాల యూనిట్లను కొనుగోలు చేసి అందించామన్నారు. జీవాలకు నట్టల నివారణ వ్యాక్సిన్తోపాటు ఉచిత పశుగ్రాసాన్ని అందించిన ఘనత టీడీపీదే నన్నారు. రాష్ట్రచరిత్రలో యారవులకు మంత్రి పదవులతోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవులను అన్ని విధాలా అన్యాయం చేసారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం తప్పదన్నారు. యాదవ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత, గ్రూపు సబ్సిడీ రుణాలు, గొర్రెల కాపర్లకు చంద్రన్నబీమా, చదువకున్న యువతకు ఉద్యోగ కల్పన, విదేశీ విద్యాదీవెన, పెళ్లికానుక వంటి పథకాలను అమలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి, అధినేత చంద్రబాబుదేనన్నారు. రాను ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనేతలు భరిణికాన బాబూరావు, వై.నూకాలమ్మ, దూళి రంగనాయ కులు, బంధం వెంకటరమణ, పంచదార్ల సూరిబాబు, వియ్యపు సింహాచలం యాదవ్, పుర్రె శ్రీనివాసరావు, కోరాడ శ్రీనివాసరావు, ముప్పల రాము పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆద్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై నర్సీపట్నం నియోజకవర్గ స్థాయిలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే జగనన్నకు చెబుదాం అనేది (1902) పౌరుల పిర్యాదులను పరిష్కరించే కార్యక్రమంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు జగనన్న సురక్ష ఒక అడుగు ముందుకు వేస్తూ, ప్రభుత్వం ముందుగానే ప్రతి ఇంటికి చేరుకోవడం, ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో ఒక శిబిరాన్ని నిర్వహించడం ద్వారా మిషన్ మోడ్‌లో సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. 100 శాతం కూడా ప్రతి ఒక్కరికి పథకాలు అందచేయాలనే ఉద్దేశంతో ఈ జగన్నన సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీని ద్వారా 100 శాతం అర్హులకు ప్రభుత్వ పథకాలను చేర్చడం, అవసరమైన దృవీకరణ పత్రాలను పరిష్కరించడం, పౌరుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమన్నారరు. ఈ కార్యక్రమంలో బాగంగా వాలంటీర్స్, గృహ సారథులు, సచివాలయాల కన్వినర్లు ఆధ్వర్యంలో వారి వారి క్లస్టర్ పరిదిలో గల ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాలు మరియు పత్రాలకు సంబందించిన సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కావలసిన పత్రాలను వేనువెంటనే సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన తర్వాత 7వ రోజు సచివాలయాల పరిధిలో సురక్ష క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో మండల స్థాయి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక్కొక్క రోజు ఉంటుందని, అక్కడిక్కడే పథకాలు లేదా దృవీకరణ పత్రాల సమస్యలను పరిష్కరించి ఎటువంటి సేవ రుసుము లేకుండా అదే రోజున పత్రాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తోటి టైలర్ కు ఆర్థిక సాయం చేసిన టైలర్స్ యూనియన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో కర్రి వారి వీధి లో నివాసం ఉంటున్న సీనియర్ టైలర్ కొరుప్రోలు గౌరీస్ ఇటీవల గుండె ఆపరేషన్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న తోటి సీనియర్ టైలర్ గౌరీస్ కు టైలర్స్ యూనియన్ సభ్యులు యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ వ్యవస్థాపకుడు బొజ్జి అప్పారావు. పట్టణ టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డివిఎస్ నారాయణరావు, గౌరవ అధ్యక్షులు కానూరు జగ్గారావు, క్రోన్ టైలర్ ఈశ్వరరావు, ఎం కుమార్ ,ఏ మహేష్, జగదీష్, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## ఆహారంతో ఆరోగ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆహారంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బీచ్‌రోడ్డులోని యోగా విలేజ్‌లో ఏర్పాటు చేసిన ఫలహార కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సిరిధాన్యాలతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ ఆరోగ్యానికి ఉపయుక్తంగా నిలచే సిరిధాన్యాలను ఉపయోగిస్తూ విభిన్న ఆహార పదార్థాల తయారీ చేస్తూ, విక్రయించే విధంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసామన్నారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల, ఆహారం పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, డాక్టర్ తులసి రావు,మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్ దాస్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, అవినాష్ నిర్వాహకులు ప్రజ్ఞానంద్, సాయిపద్మ తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర ఎక్స్ ప్రెస్‌కు తప్పిన ఘోర ప్రమాదం



**బాపట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం వద్ద సంఘమిత్ర ఎక్స్ ప్రెస్ రైలుకు ఘోర ప్రమాదం తప్పింది. ఈపురుపాలెం రైల్వే స్టేషన్ కు రైల్వే బ్రిడ్జికి మధ్యలో అప్ లైన్ విజయవాడ నుండి చెన్నై వెళ్లే రైలు మార్గంలో రైలు పట్టాకు వెల్డింగ్ విరిగిపోవడంతో గమనించిన రైల్వే సిబ్బంది అదే సమయంలో చెన్నై వైపుకు వెలుతున్న సంఘమిత్ర 12296 రైలును నిలుపుదల చేశారు. విరిగిన రైలు పట్టాకు వెల్డింగ్ పనులు పూర్తి చేసి సంఘమిత్ర ట్రైన్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రైల్వే సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో పెనుప్రమాదం తప్పింది. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో రైలులో ఉన్న ప్రయాణికులు, రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి : సిపిఎం




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ ఛార్జిలను వెంటనే రద్దు చేయలని డిమాండు చేస్తూ గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యములో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల పేరిట అధిక భారం మోపిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల వి. వి.రమణ, మండల కమిటీ పీ.పి.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ-ఆక్యుప్రెజర్ పుస్తకావిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాల యం యోగా కేంద్రం నేచురోపతి వైద్యులు డాక్టర్ ఆర్.తులసి రావు రచించిన యోగ-ఆక్యుప్రెజర్ పుస్తకాన్ని గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. పుస్తక రచయితను అభినందించి, ప్రజలకు ఉపయుక్తంగా మరిన్ని పుస్తకాలు రచించాలని సూచించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత,రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్ దాస్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి యోగా కేందద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, డాక్టర్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినవచ్చా?



మధుమేహానికి ప్రధాన కారణం జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే పరిస్థితి. నేడు చాలా మంది మధుమేహంతో బాధపడుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. చక్కెర తక్కువగా మరియు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహారాన్ని ఎంచుకోండి. దీనితో పాటు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

సహజంగా ఎండిన పండ్లలో ఉన్న నీటి శాతం తాజా పండ్లలా కాకుండా తొలగించబడుతుంది. అయితే ఇవి చివరికి అధిక సాంద్రీకృత పోషకాల మూలంగా మారతాయి. కాబట్టి తాజా పండ్లు మరియు ఎండిన పండ్లు రెండూ ఆహారంలో ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. డ్రై ఫ్రూట్స్ ఆహారంలో తమ స్థానాన్ని కలిగి ఉన్నప్పటికీ, షుగర్ స్పైక్‌లను నివారించడానికి ఈ డ్రై ఫ్రూట్‌లను ఎలా కలపాలో అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం.

డ్రై ఫ్రూట్స్ షుగర్ లెవెల్స్‌ను ప్రభావితం చేస్తాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులు ఏదైనా ఆహారాన్ని తిన్నప్పుడు, ఎండిన పండ్లతో సహా ఆహారంలో లభించే చక్కెరలు లేదా కార్బోహైడ్రేట్లు విచ్ఛిన్నమవుతాయి మరియు గ్లూకోజ్ అణువులుగా రక్తప్రవాహంలోకి విడుదలవుతాయి. ఈ అణువులు మీ శరీరానికి పోషకాలు మరియు శక్తిని అందించడంలో సహాయపడతాయి.

డయాబెటిక్ కాని వ్యక్తి కార్బోహైడ్రేట్ భోజనం తిన్నప్పుడు, ప్యాంక్రియాస్ ఇన్సులిన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది రవాణా కోసం గ్లూకోజ్ నిల్వ మరియు ఉపయోగించడానికి సహాయపడుతుంది. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేరు లేదా ఉపయోగించలేరు. వారు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మందులు తీసుకోవాలి. అదే సమయంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి ఇన్సులిన్ యొక్క సరైన మోతాదు ఇవ్వడానికి కార్బోహైడ్రేట్ తీసుకోవడం జాగ్రత్తగా పర్యవేక్షించాలి.

డ్రై ఫ్రూట్స్‌లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై శ్రద్ధ వహించాలి. ఫైబర్ అధికంగా ఉండే డ్రై ఫ్రూట్‌లను ఎంచుకోండి. ఫైబర్ నెమ్మదిగా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినడం ద్వారా వారి ఆహార నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చు. 2021లో జర్నల్ ఆఫ్ ది అకాడమీ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్‌లో ప్రచురించబడిన క్రాస్ సెక్షనల్ అధ్యయనంలో ఎండిన పండ్లను తినని వ్యక్తుల కంటే ఎండిన పండ్లను తినే వ్యక్తులు అధిక ఆహార నాణ్యత మరియు పోషకాలను తీసుకుంటారని కనుగొన్నారు.

ఆహారం తీసుకోవడం మెరుగుపరచడానికి పొటాషియం కలిగి ఉన్న డ్రైఫ్రూట్స్ వంటి ఆహారాలపై దృష్టి పెట్టడం ముఖ్యం. ఆ రోజుల్లో ఎక్కువ క్యాలరీలు తీసుకునే స్థాయిని కలిగి ఉన్నందున దానికి డ్రై ఫ్రూట్స్ జోడించేటప్పుడు జాగ్రత్త వహించాలి.

డయాబెటిక్ రోగులకు డ్రై ఫ్రూట్స్ ఎలా ఎంచుకోవాలి? జోడించిన చక్కెర మొత్తం కోసం ప్యాకెట్‌లోని పట్టికను తనిఖీ చేయండి. ఇందులో 0 ఉండాలి. ఇతర జోడించిన పదార్థాలను చూసిన తర్వాత పదార్థాలను రక్షించడానికి సంరక్షణకారుల కోసం కూడా తనిఖీ చేయండి. తాజాదనాన్ని కాపాడుకోవడానికి సుక్రోజ్, ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ లేదా ప్రత్యామ్నాయ జోడించిన చక్కెర మూలం జోడించబడిందని నిర్ధారించుకోండి.

మీకు అవసరమైన ప్రయోజనాలను పొందడానికి, పోషకాలు అధికంగా ఉండే పోషకమైన ఆహారాన్ని అనుసరించండి.

**చక్కెర తక్కువగా ఉండే డ్రై ఫ్రూట్స్ ఏమిటి?**

**బాదం** : మధుమేహ వ్యాధిగ్రస్తులకు గింజల విషయానికి వస్తే, బాదంపప్పులు మొదటి స్థానంలో ఉన్నాయి. మధుమేహం ప్రారంభ దశలో ఉన్నవారికి మరియు అధిక రక్తంలో చక్కెర ఉన్నవారికి బాదం ఒక అద్భుతమైన చిరుతిండి. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదంపప్పులో ఫైబర్, విటమిన్ ఇ, మెగ్నీషియం మరియు విటమిన్ బి12 కూడా పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఆరోగ్యకరమైన చిరుతిండి.

**పిస్తాపప్పు**: పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు పిస్తాలను స్నాక్స్‌గా తినవచ్చు. పిస్తాలో ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా పుష్కలంగా ఉంటాయి. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు 4 వారాల పాటు పిస్తాపప్పులు తీసుకుంటే, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గాయని మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని ఒక అధ్యయనం కనుగొంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ కొద్దిగా పిస్తా తినవచ్చు.

**అక్రోట్లను** : వాల్‌నట్స్‌లో ఒమేగా-3లు పుష్కలంగా ఉండే అద్భుతమైన గింజలు. ఈ వాల్‌నట్స్‌లో ప్రొటీన్‌తో పాటు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. వాల్‌నట్స్‌లోని బహుళఅసంతృప్త కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి మరియు తద్వారా ఆకలిని అణిచివేస్తాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది అద్భుతమైన చిరుతిండిని చేస్తుంది.

**జీడిపప్పు** : జీడిపప్పు అత్యంత ప్రాచుర్యం పొందిన గింజలలో ఒకటి. ఈ జీడిపప్పులో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. జీడిపప్పులో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేసే మంచి కొవ్వులు. రోజూ జీడిపప్పును కొద్ది మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రధానంగా జీడిపప్పు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**వేరుశెనగ** : వేరుశెనగ ఒక చవకైన గింజ. ఈ వేరుశెనగలో ప్రొటీన్లు, కొవ్వులు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి మరియు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి, ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు అద్భుతమైన చిరుతిండి.

# మ్యాంగో మిల్క్‌షేక్



ఒక గ్లాసు కూల్ మిల్క్ షేక్ మండే వేసవిలో రిఫ్రెష్‌గా ఉంటుంది. పైగా, మీరు తాగే మిల్క్‌షేక్ వల్ల బరువు తగ్గితే, అంతకు మించినది ఏమీ ఉండదు. సీజన్లలో, వేసవిలో వేగంగా బరువు తగ్గవచ్చు. వేసవిలో పోషకాలు మరియు రుచికరమైన పండ్లు ఉంటాయి. పుచ్చకాయల నుంచి మామిడికాయల వరకు రకరకాల రుచికరమైన పండ్లు వేసవిలో పుష్కలంగా లభిస్తాయి.

అయితే వీటి కంటే ఎక్కువగా బనానా షేక్, మ్యాంగో షేక్ వేసవి తాపాన్ని చల్లబరిచేందుకు చాలా మంది ఇష్టపడతారు. ఈ రెండింటిలోనూ ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా మేలు చేస్తుంది.

**మామిడికాయలు** : మామిడి పండ్ల గురించి ఆలోచించినప్పుడు చాలా మంది వేసవి కాలం గురించి ఆలోచిస్తారు. పండ్లలో రారాజు మామిడిలో విటమిన్ కె, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం మరియు ఫోలేట్ ఉన్నాయి. ఇవి ఆరోగ్యకరమైన కొల్లాజెన్ ఏర్పడటానికి మరియు రక్తనాళాల ఆరోగ్యానికి సహాయపడతాయి. మామిడి పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది, ఇది కంటి ఆరోగ్యానికి తోడ్పడే యాంటీఆక్సిడెంట్ మరియు కంటి వ్యాధులను నివారిస్తుంది.

మామిడిలో పోషకాలు: 165 గ్రాముల మామిడికాయ ముక్కలలో ఈ క్రింది పోషకాలు ఉంటాయి:

99 కేలరీలు, ప్రోటీన్ - 1.4 గ్రాములు, కొవ్వు - 0.6 గ్రాములు.

కార్బోహైడ్రేట్లు - 24.7 గ్రాములు, చక్కెర - 22.5 గ్రాములు, ఫైబర్ - 2.64 గ్రాములు.

బరువు తగ్గడానికి మామిడి ఎలా సహాయపడుతుంది? మామిడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, న్యూట్రిషియన్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరాన్ని డ్యామేజ్ కాకుండా కాపాడి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మామిడి పండ్లలో కేలరీలు తక్కువగానూ, పీచుపదార్థాలు ఎక్కువగానూ ఉంటాయి. అందువలన ఇది కడుపు నింపుతుంది మరియు పూర్తి కడుపు సంతృప్తిని ఇస్తుంది. అలాగే, ఈ పండు యొక్క తీపి రుచి జంక్ ఫుడ్ కోరికలను తగ్గిస్తుంది. 2014 జపనీస్ అధ్యయనం ప్రకారం, మామిడి పండ్లను తినడం పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు గుండె, చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి మంచిది.

**అరటిపండు** : అరటిపండు ఎల్ల ప్పుడూ రుచికరమైన మరియు అద్భుత మైన పండు. ఇది అత్యంత పోషక విలు వలు కలిగిన పండు కూడా. ఎందుకంటే ఇందులో పీచు, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్లు ఎక్కువగా ఉంటాయి. అరటిపండ్లు తింటే లావు అవుతుందని చాలా మంది తప్పుగా అనుకుంటారు. కానీ నిజానికి అరటిపండ్లు సరైన మోతాదులో తింటే శరీర బరువును కాపాడుకోవచ్చు. అరటిపండ్లు కడుపులోని యాసిడ్‌ను కూడా తగ్గిస్తాయి, సంపూర్ణత్వం యొక్క భావాలను మెరుగుపరుస్తాయి మరియు వ్యాయామం తర్వాత తినడానికి గొప్ప పండు.

**అరటిపండులోని పోషకాలు** : 100 గ్రాముల అరటిపండులో ఈ క్రింది పోషకాలు ఉన్నాయి. కేలరీలు - 89, ప్రొటీన్ - 1.1 గ్రా, కార్బోహైడ్రేట్లు - 22.8 గ్రాములు, చక్కెర - 12.2 గ్రాములు, ఫైబర్ - 2.6 గ్రాములు, కొవ్వు - 0.3 గ్రాములు

**బరువు తగ్గడంలో అరటిపండు ఎలా సహాయపడుతుంది?** అరటిపండులో ఫైబర్ ఉంటుంది. ఇది వ్యర్థాలను సులభంగా వెళ్లేలా చేస్తుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు, శరీరంలోని జీవక్రియ బాగా పనిచేస్తుంది. ఫలితంగా శరీర బరువు కూడా బాగా తగ్గుతుంది. ఈ పసుపు పండు ఒక అద్భుతమైన పోస్ట్-వర్కౌట్ ఫ్రూట్. ఇందులో గ్లూకోజ్ ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం వ్యాయామం తర్వాత వచ్చే కండరాల తిమ్మిర్లు, తలతిరగడం వంటివి తగ్గిస్తాయి. అరటిపండ్లు జీవక్రియను పెంచి, పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉండేలా చేస్తాయి.

మామిడి Vs బనానా షేక్: ఏది మంచిది? పోషక విలువలు మరియు బరువు తగ్గడంలో దాని పాత్రను పోల్చినప్పుడు, మామిడి షేక్ కంటే అరటి షేక్ ఉత్తమం. క్యాలరీల పరంగా కూడా, అరటి మామిడి కంటే తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. తీయని మామిడి షేక్‌లో ఒక స్కూప్‌లో 170 కేలరీలు ఉంటాయి. అదేవిధంగా, తీయని బనానా షేక్‌లో ఒక స్కూప్‌లో 150 కేలరీలు ఉంటాయి. కాబట్టి మీరు మీ కేలరీల తీసుకోవడం గమనిస్తుంటే, అరటిపండు షేక్ ఉత్తమ ఎంపిక. మరియు వ్యాయామం తర్వాత ఈ షేక్ తాగితే, మీ శరీరం త్వరగా కోలుకుంటుంది. కానీ మామిడి షేక్స్‌లో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు కూడా ఉంటాయి కాబట్టి వాటిని ఎప్పటికప్పుడు జోడించుకోవచ్చు.

**ఆరోగ్యకరమైన మార్గంలో షేక్ ఎలా సిద్ధం చేయాలి?** మీరు ఇంట్లో తయారుచేసినప్పుడు మీ షేక్‌లను మరింత ఆరోగ్యవంతంగా చేసే కొన్ని చిట్కాలు క్రింద ఉన్నాయి.

షేక్స్ చేయడానికి స్కిమ్డ్ మిల్క్ ఉపయోగించవచ్చు. పంచదారకు బదులుగా అరచెంచా, తేనె లేదా బెల్లం కలుపుకోవచ్చు. తరిగిన గింజలు మరియు గింజలను షేక్‌లో చేర్చవచ్చు.

# రోజూ పరగడుపున కరివేపాకు జ్యూస్ తాగితే ?





ప్రతి భారతీయుడి కిచెన్ ఆయుర్వేదపరంగా ఓ ఖజానాగా చెప్పుకోవచ్చు. కిచెన్‌లో లభించే వివిధ రకాల వస్తువులు, పదార్థాలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అందులో ఒకటి కరివేపాకు. వాడి పారేసే కరివేపాకుతో కలిగే ప్రయోజనాలు తెలుసుకుంటే ఇంకెప్పుడూ వదిలిపెట్టరు.

కరివేపాకు ప్రతి కిచెన్‌లో తప్పకుండా లభిస్తుంది. సాధారణంగా సాంబారు, పప్పు, పోహా, ఉప్మా ఇలా వివిధ రకాల వంటల్లో సువాసన, రుచి కోసం తాలింపులో కరివేపాకు ఉపయోగం తప్పనిసరిగా ఉంటుంది. అయితే చాలామంది తినేటప్పుడు కరివేపాకును పాడేస్తుంటారు. వాడి వదిలేసేవాడిని అందుకే కరివేపాకులా అని పోలుస్తుంటారు. కానీ చాలామందికి కరివేపాకుతో కలికే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియదు. తెలిస్తే ఇలా చేయరు. కరివేపాకులో కాల్షియం, ఐరన్, విటమిన్ సి వంటి పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ ఉదయం పరగడుపున కరివేపాకు జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఆ లాభాలేంటో తెలుసుకుందాం..

**ఇమ్యూనిటీ పటిష్టం** : శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచాలంటే రోగ నిరోధక శక్తి పటిష్టంగా ఉండాలి. అప్పుడే ఏ విధమైన వ్యాధులు దరిచేరకుండా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరిగేందుకు కరివేపాకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పెద్దమొత్తంలో ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇమ్యూనిటీ బలహీనంగా ఉంటే రోజూ ఉదయం పరగడపున కరివేపాకు జ్యూస్ తాగితే మంచి ఫలితాలుంటాయి.

**అధిక బరువుకు చెక్**: ఒకవేళ మీరు స్థూలకాయంతో ఇబ్బంది పడుతుంటే తక్షణం బరువు తగ్గించుకోవల్సిందే. దీనికోసం కరివేపాకు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. కరివేపాకు జ్యూస్ తాగడం వల్ల సులభంగా స్థూలకాయాన్ని తగ్గించుకోవచ్చు. ఇందులో ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది శరీరంలో పేరుకున్న విష లేదా వ్యర్థ పదార్థాలను బయటకు తొలగిస్తుంది. కరివేపాకు జ్యూస్ బరువు తగ్గించుకునేందుకు అద్భుతంగా ఉపయోగపడనుంది.

**జీర్ణక్రియ మెరుగుదల** : చాలామందికి కడుపు సంబంధిత లేదా జీర్ణ సంబంధిత సమస్యలు ఉంటాయి. కరివేపాకు జ్యూస్ తాగడం వల్ల ఇందులో ఉండే పోషకాల కారణంగా ఈ సమస్య తొలగిపోతుంది. కడుపు సంబంధిత వ్యాధుల్ని దూరం చేయడంలో కరివేపాకు కీలకంగా ఉపయోగపడుతుంది. ఒకవేళ మీకు మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలుంటే రోజూ కరివేపాకు జ్యూస్ తాగడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కరివేపాకుతో కేశాలను కూడా సంరక్షించుకోవచ్చు. హెయిల్ ఫాల్ సమస్యను అరికట్టడంలో, జుట్టు నల్లబడేలా చేయడంలో కరివేపాకు అద్భుతంగా ఉపయోగపడుతుందంటారు. మజ్జిగలో కరివేపాకులు వేసుకుని తాగితే మంచి ఫలితాలుంటాయి.

# మీరు మరింత అందంగా కనిపించాలనుకుంటున్నారా..?



అందంగా కనిపించాలంటే పౌష్టికాహారం తీసుకోవడం కూడా చాలా అవసరం. మెరుగైన ఆరోగ్యం, అందం కోసం మీరు మీ ఆహారంలో సీజనల్ పండ్లు, కూరగాయలను ఎక్కువగా చేర్చుకోవటం ఉత్తమం. సమతుల ఆహారం, సరైన నిద్ర, వ్యాయామంతో ఆరోగ్యం, అందం రెండింటీని అతి సులువుగా పొందుతారు.

మెరిసే చర్మాన్ని పొందడం అంతుచిక్కని రహస్యం కాదు.. లోతైన సైన్స్ అసలే కాదు. మీరు కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తే చాలు..మీరు కోరుకున్న అందాన్ని మీరు సులభంగా పొందవచ్చు. మీ చర్మానికి పట్టులాంటి మెరుపు, మెరుగైన అందంతో కనిపించేలా మార్చే ఇలాంటి ఇంటి చిట్కాలను తప్పక పాటించండి. మీ చర్మం హైడ్రేట్ గా ఉన్నప్పుడు మీ సాధారణంగానే అందంగా కనిపిస్తారు. హైడ్రేట్ ఉండేందుకు మీరు పుష్కలంగా నీళ్లు తాగటం అలవాటు చేసుకోవాలి. శరీరానికి కావాల్సినన్నీ నీళ్లను అందిస్తే..ఆటోమెటిక్ గా మీ ముఖాన్ని హైడ్రేట్ గా ఉంచుకోగలుగుతారు. ఇంకా, మొటిమలు ఏర్పడకుండా శరీరం నుండి విషాన్ని తొలగించేలా.. కావాల్సినన్ని నీళ్లు తాగడం వల్ల ముఖానికి సహజమైన మెరుపు వస్తుంది. ఇందుకోసం మీరు రోజంతా కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగటం అవసరం.

శారీరక శ్రమ వల్ల కూడా అందం పెరుగుతుంది. వ్యాయామం చేస్తే రక్తప్రసరణ బాగా జరుగుతుంది. మెరుగైన రక్త ప్రసరణ వల్ల చర్మంలోని మృతకణాలకు జీవం పోసుకుని మీ ముఖం ఆరోగ్యంగా కనిపిస్తుంది. ఇంకా ఒత్తిడిని తగ్గించుకోవాలి. మీరు తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు అది మీ ముఖంపై ప్రభావం చూపుతుంది. దీని వల్ల మీ ముఖం మీద మొటిమలు, డల్ నెస్ వంటి సమస్యలు వస్తాయి.

అందంగా కనిపించాలంటే పౌష్టికాహారం తీసుకోవడం కూడా చాలా అవసరం. మెరుగైన ఆరోగ్యం, అందం కోసం మీరు మీ ఆహారంలో సీజనల్ పండ్లు, కూరగాయలను ఎక్కువగా చేర్చుకోవటం ఉత్తమం. సమతుల ఆహారం, సరైన నిద్ర, వ్యాయామంతో ఆరోగ్యం, అందం రెండింటీని అతి సులువుగా పొందుతారు.

# ఈ మూడింటిని రాత్రంతా నీళ్లలో నానబెట్టి పరగడుపున తాగితే.. మీ శరీరం బంగారంలా మెరిసిపోతుంది..!



ప్రతిరోజూ ఉదయాన్నే ఈ నీటిని తాగడం వల్ల చర్మానికి నిగారింపు వస్తుంది. శరీరంలో ఉండే చెడు కొవ్వు తొలగిపోయి త్వరగా బరువు తగ్గుతారు. ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగడం వల్ల చాలా సేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది త్వరగా ఆకలిని కలిగించదు. ఇక బరువు తగ్గాలనుకునే వారు ఈ డ్రింక్ హ్యాపీగా తాగొచ్చు.

ఉదయం పూట కాఫీ, టీలు తాగడం చాలా మందికి అలవాటు. అయితే దాని బదులు వేరే డ్రింక్ తాగడం వల్ల మీ ఆరోగ్యం మెరుగుపడుతుందని మీకు తెలుసా..? కొందరు వేడినీళ్లు, నిమ్మరసం, తేనె కలిపి తాగుతారు. కానీ, ఇది అంతగా ప్రయోజనకరమైనది కాదంటున్నారు కొందరు ఆరోగ్య నిపుణులు. ఇందుకు బదులుగా దోసకాయ, పుదీనా ఆకులు, నిమ్మరసం తాగడం వల్ల దీని కంటే ఎక్కువ ప్రయోజనం పొందుతారని చెబుతున్నారు. ఇందుకోసం ఒక పెద్ద పాత్రలో నీళు తీసుకుని అందులో కీర దోసకాయ ముక్కలు, సగం నిమ్మకాయ, కొన్ని పుదీనా ఆకులను తరిగి వేసుకోవాలి. దీనిపై మూతపెట్టి ఒక రాత్రంతా పక్కనపెట్టాలి. ఆ మర్నాడు ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగండి. క్రమం తప్పకుడా కొద్ది రోజులు ఇలా తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

ఇలా ఒక రాత్రంతా నానబెట్టిన ఈ నీరు శరీరాన్ని ఎల్లప్పుడూ హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఈ నీటిని తాగడం వల్ల శరీరంలో వేడి తగ్గి రోజంతా శరీరం చల్లగా ఉంటుంది. దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. నిమ్మకాయలోని ఆమ్ల గుణాలు మన జీర్ణక్రియకు సహాయపడతాయి. అలాగే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఈ నీటిని తాగడం వల్ల శరీర ఎదుగుదల మెరుగుపడుతుంది. శరీరంలో ఉండే చెడు కొవ్వు తొలగిపోయి త్వరగా బరువు తగ్గుతారు. ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగడం వల్ల చాలా సేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది త్వరగా ఆకలిని కలిగించదు. బరువు తగ్గాలనుకునే వారు ఈ డ్రింక్ హ్యాపీగా తాగొచ్చు.

ఇలా ఈ మూడు పదార్థాలతో తయారు చేసుకున్న నీరు మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడం ద్వారా మాత్రమే మీరు రిఫ్రెష్‌గా, ఆరోగ్యంగా ఉంటారు. ప్రతిరోజూ ఉదయం ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. మనం శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకుని పొడిబారకుండా ఉంచుకుంటే చర్మం మెరుస్తుంది. నిమ్మ, పుదీనా, దోసకాయలను నానబెట్టి తయారుచేసిన డ్రింక్ ను రోజూ తాగితే మొటిమలు, బ్లాక్ హెడ్స్ పోయి ముఖం మెరిసిపోతుంది. నిమ్మకాయ, పుదీనా, దోసకాయతో తయారు చేసిన ఈ స్పెషల్ డ్రింక్‌లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని రోజూ ఉదయం తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

## విద్యార్థులకు విజ్ఞానం

21. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్ని ఎవరు ఇచ్చారు?- సర్దార్ భగత్ సింగ్

22. ముసాయిదా రాజ్యాంగ కమిటీకి చైర్మన్ ఎవరు? - డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్

23. మూడు-స్థాయి పంచాయతీరాజ్ వ్యవస్థలో అత్యున్నత స్థానం ఏది? - జిల్లా కౌన్సిల్

24. శ్రీలంకలో కరెన్సీ పేరు ఏమిటి? - శ్రీలంక రూపాయి

25. భారతదేశపు మొదటి గవర్నర్ జనరల్ ఎవరు? - విలియం బెంటిక్

26. భూమికి సమీపంలో ఉన్న వాతావరణంలోని అత్యల్ప పొర ఏది? - ట్రోపోస్ఫియర్

27. భారత సైన్యంలో 'విజయంత' పేరు ఏమిటి? - ఒక యుద్ధ ట్యాంక్

28. చైనా యాత్రికుడు ఫా-హియాన్ ఎవరి సమయంలో భారతదేశానికి వచ్చారు? - చంద్రగుప్త II, విక్రమాదిత్య అని పిలుస్తారు

29. ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ కపూర్ మరియు రాజ్ కపూర్‌ల మధ్య సంబంధం ఏమిటి? - తండ్రి కొడుకులు

30. భారతదేశంలోని ఏ రాష్ట్రం టీ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందింది? - అస్సాం

31. భారతదేశంలో అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది? - పశ్చిమ బెంగాల్

32. జంతర్-మంతర్ ఉన్న భారతీయ నగరం ఏది? - ఢిల్లీ

33. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో డార్జిలింగ్ ఉంది? - పశ్చిమ బెంగాల్

34. తెలుగు ఏ రాష్ట్ర అధికార భాష? - ఆంధ్రప్రదేశ్

35. హాకీ గేమ్‌లో ప్రతి జట్టులో ఎంత మంది ఆటగాళ్లు ఉన్నారు? - 11

36. బంగ్లాదేశ్ కరెన్సీ ఏది? - బంగ్లాదేశ్ టాకా

37. నైలు నది ఒడ్డున ఏర్పడిన నాగరికత ఏది? - ప్రాచీన ఈజిప్ట్

38. ఫ్రెడ్డీ మెర్క్యురీ ఎక్కడ జన్మించాడు? - స్టోన్ టౌన్, టాంజానియా

39. 'శకుంతల' అనే ప్రసిద్ధ నాటకాన్ని ఎవరు రచించారు? - మహాకవి కాళిదాసు

40. టెలివిజన్‌ని ఎవరు కనుగొన్నారు? - జాన్ లోగీ బైర్డ్

# పంచాయతీ అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ప్రైవేటు కనెక్షన్స్ పైన చూపుతున్న శ్రద్ధ గ్రామపంచాయతీల సమస్యలపైన చూపటం లేదని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో కవగుంట గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా, సర్పంచు కి కనీస సమాచారం లేకుండా విద్యుత్తు కనెక్షన్స్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు .విద్యుత్ శాఖ అధికారులు ఇస్తానుసారంగా నాన్ లోకల్ వ్యక్తులకు తో మాట్లాడుకుని వారికి అవసరమైన ఫేస్ వన్, ఫేస్ త్రి, లైన్స్ విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ఉన్నారు. అదే గ్రామంలో గల రైతాంగానికి లైన్స్ కావాలంటే పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ జలకళ బోర్లను కవగుంట గ్రామంలో వేసి సంవత్సరం కావస్తున్న నేటి వరకు విద్యుత్ సదుపాయం కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.ఇదివరకే గ్రామంలో లో ఓల్టేజీ, అలాగే ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు పడి ఉండటం, బుడ్డి బంధలో ట్రాన్స్ఫర్మర్ డైరెక్ట్ అయిపోయి పోవడం మొదలగు ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటిని విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో సర్పంచ్ ఇదివరలో కలెక్టర్ గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ తరువాత తూతూ మంత్రంగా ఇళ్ల పై ఉన్న వైర్లను తొలగించి ఒక కేబుల్ వైర్ ను వేసి మమ అనిపించుకున్నారు. అలాగే కవగుంట పంచాయతీ శివారు బుడ్డి బంద గ్రామంలో ట్రాన్స్ఫర్మర్ డైరెక్ట్ అయిపోవడం వలన వీధిలైట్లు వేసుకోవడానికి కూడా అవకాశం లేని పరిస్థితి నెలకొంది. దానిని కూడా పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందన లేదు. అంటే దీనిని బట్టి అర్థమవుతున్నది ప్రైవేటు వ్యక్తుల పనుల పైన చూపుతున్న శ్రద్ధ పబ్లిక్ వ్యవస్థ పైన ఎందుకు లేదని ఆయన ఎద్దేవా చేశారు. దీనిపై వడ్డాది సెక్షన్ ఏడీ అప్పలనాయుడును వివరణ కోరగా ఒక సర్పంచ్ కు చెప్పనవసరం లేదు. గ్రామపంచాయతీ అనుమతులు అవసరం లేదు. సర్పంచు అంటే గవర్నర్ల లా ఫీల్ అవుతున్న ఏంటి అని ఒక సర్పంచ్ని అవమానపరచడం దురదృష్టకరమన్నారు. విద్యుత్ శాఖ ఏడి ఒక ప్రజా ప్రతినిదితో మాట్లాడే తీరు పలువురు ప్రజాప్రతి విధులను ఆగ్రహానికి గురిచేసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చి భూములు కొనుగోలు చేసుకుని అక్కడకు విద్యుత్తు కనెక్షన్లు తెచ్చుకునేందుకు విద్యుత్ శాఖ అధికారులు బేరసారాలు కుదుర్చుకొని లైన్లను కొండల పైకి సైతం విచ్చలవిడిగా వేస్తున్నారు. అదే గ్రామంలో ప్రజలకు అవసరమైన పనుల నిమిత్తం కార్యాలయాలు చుట్టూ పలుమార్లు ప్రదక్షిణలు చేసిన ఫలితం ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఇలా లైన్స్ వేసుకుపోవడం వలన ఆయా స్తంభాలకు లైట్లు వేసుకుంటూ పోతే పంచాయితీకి ఎనలేని ఆర్థిక భారం మోపుతూ లక్షల మీద బిల్లులు రావడానికి విద్యుత్ శాఖ అధికారులే కారణమని అన్నారు. ఈ విషయమై పంచాయతీ సర్పంచ్కు సంబంధం లేదు, పంచాయతీ అప్రూవలు లేదు, సర్పంచ్ అంటే ఒక గవర్నరా , ఇలా ఒక ప్రజా ప్రతినిధిని పట్టుకొని అవమానపరచడం పై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు వారు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే దాడులు చేస్తారా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సుజాతనగర్ జంక్షన్ లో ఈ రోజు ఉదయం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

విశాఖ, వేంకోజీపాలెంలో జ్ఞనా నందా ఆశ్రమం వద్ద ఇద్దరు బాలికలపై అత్యచారం చేసినా పూర్ణ నంద స్వామిజీ పై గతంలో కాకుండా ప్రస్తుత ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి కొన్ని రోజుల వ్యవధిలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మహిళ సమాఖ్య, యువజన, విద్యార్థి నాయకులు ఆశ్రమం వద్ద ఆందోళన చేస్తుంటే జిల్లా మహిళ నాయకురాలు వనజాక్షిపై మహిళ ఎస్.ఐ. దివ్య జ్యోతి దురుసుగా ప్రవర్తించి కొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. మహిళ ఎస్.ఐ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య పెందుర్తి ఏరియా కార్యదర్శి అంపావల్లి అన్నపూర్ణ, అధ్యక్షులు ఎన్.నారాయణ , కక్కల రజినీ, అనురాధ,రామ లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా రీసోర్సు పర్సన్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**విజయనగరం:** ప్రధాన మంత్రి-సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకము (పిఎంఎఫ్ఎంఇ)లో జిల్లా రిసోర్స్ పర్సన్ (డి.ఆర్.పి.) నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, విజయనగరం జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా ఉద్యానశాఖాధికారి ఎ.వి.ఎస్.వి. జమదగ్ని ఒక ప్రకటనలో తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి (ఎపిఎఫ్‌పిఎస్) ఆధ్వర్యంలో జిల్లాలో ఇన్సెంటివ్ పద్ధతిలో పనిచేయడానికి ఆసక్తి కలిగిన వారి నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో డిగ్రీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామని, అలాగే వ్యవసాయ, ఉద్యాన డిగ్రీ లేదా ఏ ఇతర డిగ్రీ అయినా పూర్తి చేసి, బ్యాంకింగ్ పై అవగాహన కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఆహార పరిశ్రమల ఏర్పాటు కోసం, ఔత్సాహికులకు అవగాహన కల్పించడం, బ్యాంకు లింకేజీ చేయించడం, ఆహార పరిశ్రమలు స్థాపనకు కృషి చేయడం జిల్లా రిసోర్స్ పర్సన్ విధులని పేర్కొన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ కు ఇన్సెంటివ్ పద్ధతిలో మాత్రమే ప్రయోజనము కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాను పోస్ట్ ద్వారా గానీ, ఈ-మెయిల్ (డిడిహెచ్‌విజెడ్ఎంఏయాహూ.కామ్) (ddhvzm@yahoo.com) ద్వారా కానీ పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెం.9573613747 లో లేదా, విజయనగరంలోని జిల్లా ఉద్యాన అధికారి వారి కార్యాలయం, మొదటి అంతస్తు, జిల్లా కలెక్టరు వారి కార్యాలయ సముదాయంలో సంప్రదించాలని సూచించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టీపీసీ సింహాద్రి సంయుక్త హాల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఎన్టిపిసి ప్రాజెక్టు హెడ్ సంజయ్ కుమార్ సిన్హా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మరియు దీపాంజలి నగర్ నివాసితులతో సహా అనేక మంది పాల్గొని, యోగా గురువుచే వివిధ యోగాసనాల యొక్క మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనను అనుభవించడానికి గుమిగూడారు. ఈ సంవత్సరం వేడుకల థీమ్ "వసుధైవ కుటుంబకం కోసం యోగా," ప్రపంచ ఐక్యత భావనను నొక్కిచెప్పగా, దేశీయ ట్యాగ్‌లైన్, "హర్ అంగన్ యోగా", ప్రతి ఇంట్లో యోగా యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. ఈ సందర్భంగా "హృదయపూర్వకంగా" ధ్యానంపై ప్రత్యేక సెషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రసంగం మొత్తం శ్రేయస్సును సాధించడంలో ధ్యానం యొక్క లోతైన ప్రయోజనాల గురించి పాల్గొనేవారికి జ్ఞానోదయం చేయడం మరియు ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీజీఎం బి రామారావు, జీఎం గోవిందరాజన్, పాత్ర , రుమా డి శర్మ, జనరల్ మేనేజర్లు మరియు హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ పాల్గొన్నారు.

# 180 దేశాల్లో యోగా దినోత్సవం భారత్ కు గర్వకారణం



భారత్ కేంద్రంగా పుట్టిన యోగా నేడు ప్రపంచవ్యాప్తం కావడమే కాకుండా 180 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనడం మనకు గర్వకారణమని యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. యూపీలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మంత్రులు, బీజేపీ నేతలతో కలిసి ఆయన యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా దినోత్సవం నిర్వహణపై యోగీ ప్రశంసలు కురిపించారు.

ఐరాసలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని ప్రధాని మోడీ లీడ్ చేయడం గర్వకారణమని యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. యూపీలోని బల్లియా జిల్లా సితాబ్ దియారాలో రూ.3639 కోట్ల వ్యయంతో చేపట్టిన 144 అభివృద్ధి ప్రాజెక్టుల్ని శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన యోగీ.. యోగా దినోత్సవం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత సంస్కృతిలో భాగమైన యోగాను నేడు అన్నిదేశాలు అనుసరిస్తుండటంపై యోగీ హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఐరాస వేదికగా యోగా దినోత్సవం నిర్వహించే అవకాశం దక్కించుకోవడంపై యోగీ అభినందనలు తెలిపారు. యూపీలోనూ భారీ ఎత్తున యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో మదరసాలతో పాటు అన్ని చోట్ల యోగా దినోత్సవాన్ని అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించారు. భారత్ తో పాటు 180 దేశాలు యోగా దినోత్సవంలో పాల్గొని మనకు మద్దతు తెలిపాయని యోగీ ఆదిత్యనాథ్ వెల్లడించారు.

## కరాటే పోటీల గోడ పత్రికలను ఆవిష్కరించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జూలై 14 , 15 తేదీలలో గవరపాలెం శ్రీ వివి రమణ రైతు భారతి కళ్యాణ మండపం లో నిజ సోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు పోస్టర్ను గురువారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న డివిఆర్ కార్యాలయంలో వైకాపా అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. రత్నాకర్ జన్మదిన సందర్భంగా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ పి యం డి నాయుడు. ఏపీ కార్యదర్శి ఎస్. కిషోర్ కుమార్ చీఫ్ ఆర్గనైజర్ టి. ఈశ్వరరావు, ఆర్గనైజర్ కె. శివ వై బాలమురళి, పి. వెంకటేష్..80 వ వార్డు వైకాపా ఇంఛార్జి కొణతాల భాస్కర్, శిలపరశెట్టి బాబి, ఆళ్ల ప్రవీణ్, మళ్ళ రామచంద్రరావు, యల్లపు శ్రీనివాస్, కోటిపల్లి శ్రీను, ఇంటి త్రినాథ్, కొణతాల పరదేశి నాయుడు, మల్ల పద్మ, జి. భాగ్యలక్ష్మి కోయిలాడ నాగు, తదితరులు పాల్గొన్నారు.

# 'అమూల్ గర్ల్' ప్రచార రూపకర్త ఇక లేరు!



ఏ ఉత్పత్తి అయినా పూర్తిస్థాయిలో ప్రజలకు పూర్తిగా తెలియాలి అంటే.. ప్రజలను బలంగా ఆకర్షించాలంటే... ప్రజాదరణ పొందాలి అంటే పబ్లిసిటీ చాలా ముఖ్యమైనది. అందులో కూడా ఎంత క్రియేటివిటీ ఉంటే ఆదరణ అంత బలంగా ఉంటుంది. "అమూల్" విషయంలో కూడా ప్రారంభం నుంచి ఇప్పటివరకూ కూడా ప్రధాన భూమిక పోషించిందని చెబుతుంటారు.

అయితే ఈ ప్రచారం వెనుక ఉన్న మాస్టర్ మైండ్.. ఇక లేదు. అవును... అడ్వర్టయిజింగ్ రంగంలో దిగ్గజంగా పేరున్న సిల్వెస్టర్ డాకున్హా కన్నుమూశారు. ఒకరకంగా ఈ ప్రొడక్ట్ పై ఉండే "అమూల్ గర్ల్" వల్లే అమూల్ ఉత్పత్తులకు దేశవ్యాప్త ప్రచారం దక్కిందనేది నిర్వివాదంశంగా చెబుతుంటారు. డాకున్హా క్రియేటివిటీలో భాగంగా రూపొందిన ఈ ప్రచారం... 1960 నుంచి మొదలై ఒకరకంగా అమూల్ ఉత్పత్తుల అమ్మకాల పెరగడానికి దోహదపడిందని చెబుతారు.

డాకున్హా దగ్గర ఆర్ట్ డైరెక్టర్ గా పని చేసిన యూస్టేస్ ఫెర్నాండెజ్.. అమూల్ గర్ల్ మస్కట్ ను తీర్చిదిద్దారు. అప్పటి నుంచి అమూల్ గర్ల్ ను సందర్భోచితంగా తమ ప్రచారానికి అమూల్ వాడుకుంటూ వస్తోంది.

అయితే... క్రియేటివ్ జీనియస్ సిల్వెస్టర్ డాకున్హా ఆకర్షణీయమైన జనరంజకమైన ఎన్నో ప్రకటనలను రూపొందించారు. చనిపోయేంత వరకూ డాకున్హా కమ్యూనికేషన్స్ కంపెనీకి చైర్మన్ గా కొనసాగిన ఆయన కన్నుమూసినట్లు గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఎండీ జయెన్ మెహతా ప్రకటించారు. అయితే... డాకున్హా మరణంతో ఆయన తనయుడు రాహుల్ ఇక నుంచి కంపెనీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

1966లో అమూల్ గర్ల్ ప్రపంచానికి పరిచయం కాగా.. "అట్టర్లీ బట్టర్లీ" అనే ప్రచార నినాదాన్ని ఆయన అప్పట్లో రూపొందించారు. అయితే ఇప్పటికీ అదే స్లొగన్ కొనసాగుతుండటం గమనార్హం. ఈ సందర్భంగా... సిల్వెస్టర్ డాకున్హా మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

కాగా... 1966లో సృష్టించబడిన అమూల్ గర్ల్ కి 2021లో చిన్నమార్పు చేశారు. మిజోరాంకు చెందిన నాలుగేళ్ల గాయకురాలు ఎస్తర్ నమటేను అమూల్ గర్ల్ గా గుర్తించారు.

# రోఫ్, పిడిలైట్ అత్యాధునిక టైల్ ఫిక్సింగ్ పై అవగాహన ప్రచారం ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిర్మాణ, రసాయనాల తయారీలో అగ్రగామిగా ఉన్న పిడిలైట్.. టైల్ ఫిక్సింగ్ కోసం ట్రెడిషనల్ సెలక్షన్ ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పెంచే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుధాన్షు వాట్స్ తెలిపారు. సిమెంట్‌తో సహా సంప్రదాయ టైల్ ఫిక్సింగ్ పద్ధతుల ఫలితంగా పగిలిన టైల్స్, డీబాండింగ్, పడిపోతున్న టైల్స్ అనస్తీటిక్ తో కస్టమర్ నిరాశను ప్రచారం వివరిస్తుందని పేర్కొన్నారు. టైల్స్ వాడకం గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన మార్పుకు గురైందన్నారు. సంప్రదాయ టైల్-ఫిక్సింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండటం వల్ల కొత్త-యుగం కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండకపోవచ్చన్నారు.

సిరామిక్ టైల్స్‌కు వెనుక భాగంలో మట్టి ఉపరితలం ఉంటుందన్నారు. అది సిమెంట్‌తో బాగా బంధిస్తుందన్నారు. విట్రిఫైడ్ టైల్స్, ఈ రోజు ఎక్కువగా ఉపయోగించే టైల్స్, వెనుక భాగంలో మృదువైన, పోరస్ లేని ఉపరితలం ఉంటుందని తెలిపారు. ఇది సిమెంట్‌తో మాత్రమే బంధించడం కష్టమన్నారు. టైల్ సైజులు పెద్దవి అవుతున్నాయన్నారు. సంప్రదాయ పద్ధతి తక్కువ బలాన్ని అందిస్తుందన్నారు. సవాళ్లను పరిగణనలోకి తీసుకుని సహాయపడేందుకు కంపెనీ ప్రచారాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. టైల్స్‌ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రజలు ఎదుర్కొనే సాధారణ సమస్యలను తగ్గించడానికి తొలగించడానికి రోఫ్ టైల్ ప్రత్యేకంగా రూపొందించబడ్డాయన్నారు. రాఫ్ టైల్ అడెసివ్‌లు అధిక బాండ్ స్ట్రెంగ్త్‌ను అందించడానికి ఉన్నాయన్నారు.

మా బ్రాండ్ రోఫ్ భారతదేశంలో టైల్స్ బిగించే విధానాన్ని మార్చే లక్ష్యంతో ఉందన్నారు.

## వందే భారత్ ప్రయాణికులకు రైల్వే శుభవార్త



రైల్వేశాఖ ప్రయాణీకులకు మరో గుడ్ న్యూస్ అందించింది. వచ్చే ఏడాది మార్చి ఆఖరుకు వందే భారత్ స్లీపర్ సర్వీసులు ప్రారంభం కాబోతున్నాయి. ఈ విషయాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం స్లీపర్ కు సంబంధించిన డిజైన్ పనులు చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్నాయి. డిసెంబరుకల్లా డిజైన్లు ఖరారవుతాయని, అనంతరం కోచ్ ల తయారీ ప్రారంభమవుతుందని మంత్రి వెల్లడించారు.

మార్చి ఆఖరుకు ఇవి పట్టాలెక్కుతాయని చెప్పారు. ప్రస్తుతం ప్రధాన నగరాల మధ్య సిట్టింగ్ సౌకర్యంతోనే తిరుగుతున్న వందే భారత్ రైళ్లకు స్లీపర్ బోగీలు తయారుచేసి సుదూర ప్రాంతాల మధ్య రాత్రింబవళ్లు తిరిగేలా అందుబాటులోకి తేనున్నారు. వందేభారత్ రైళ్లల్లో మూడు రకాలున్నాయని.. అవి వందే మెట్రో, వందే చైర్ కార్, వందే స్లీపర్ అని రైల్వేశాఖ తెలిపింది. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలపై పరుగులు పెడుతున్నాయి.

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణీకులకు అత్యాధునిక సౌకర్యాలను కల్పించడంతోపాటు ఎక్కువ దూరాన్ని సాధ్యమైనంత తక్కువ సమయంలో చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ఇవి నడుస్తున్నాయి. త్వరలోనే సికింద్రాబాద్ నుంచి బెంగళూరుకు, సికింద్రాబాద్ నుంచి నాగపూర్ మధ్య మరో రెండు వందే భారత్ రైళ్లు రాబోతున్నాయి.

## చైనా రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్

### 31 మంది సజీవ దహనం



చైనాలోని ఓ రెస్టారెంట్‌లో గ్యాస్ లీకై సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 31 మంది మృతి చెందారు. ప్రజలందరూ డ్రాగన్ బోట్ ఫెస్టివల్‌ను ఆనందంగా జరుపుకుంటున్న వేళ జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో పిల్లాపెద్దా అందరూ కలిసి ఆనందోత్సాహల మధ్య పండుగ చేసుకుంటున్నారు.

ఈ క్రమంలో యించువాన్ నగరంలోని ఫ్యూయాంగ్ బార్బెక్యూ రెస్టారెంట్లో గత రాత్రి 8 గంటల వేళ ఎల్పీజీ గ్యాస్ లీకై భారీ పేలుడు సంభవించింది. ఆ వెంటనే రెస్టారెంట్‌ను మంటలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో 31 మంది సజీవ దహనం కాగా, మరెంతోమంది గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేశాయి.

## తండ్రికి బదిలీ కావడంతో కూతురికి ఠాణా బాధ్యతలు



కర్ణాటకలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. బదిలీపై వెళుతున్న ఓ పోలీసు అధికారి, ఠాణా బాధ్యతలను ఎస్సై అయిన తన కూతురికి అప్పగించారు. మాండ్య సెంట్రల్ ఠాణాకు ఎస్సైగా వర్ష నియమితులయ్యారు. అదే స్టేషన్‌లో అధికారిగా వ్యవహరిస్తున్న వర్ష తండ్రి వెంకటేశ్‌కు బదిలీ అయ్యింది. ఈ సందర్భంగా.. తండ్రి నుంచి వర్ష రాజదండాన్ని-పుష్పగుచ్ఛాన్ని స్వీకరించారు.

వెంకటేశ్ సైన్యంలో 16 ఏళ్ల పాటు సేవలు అందించి, 2010లో ఎస్సై పరీక్షలు రాసి ఎంపికయ్యారు. గత 13 ఏళ్లల్లో వివిధ ఠాణాల్లో సేవలందించారు. ఆయన కుమార్తె వర్ష గత ఏడాది ఎస్సైగా ఎంపికయ్యారు. ఏడాది పాటు ప్రొబేషనరీ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఆమె మండ్య ఠాణాకు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. కాగా, కూతురిని చూసి గర్వంగా ఫీల య్యానని వెంకటేశ్ చెప్పారు. తండ్రి నుంచి ఈ బాధ్యతలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని వర్ష పేర్కొన్నారు.

# నిర్దేశిత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలి



**విజయనగరం:** నగరంలోని గాజులరేగ వద్ద ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణంలో భాగంగా చేపట్టిన వివిధ రకాల నిర్మాణ పనులను, ఇంజనీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సామాగ్రిని సమీకరించాలని నిర్మాణ సంస్థకు సూచించారు. వైద్య కళాశాల నిర్మాణం పనుల పురోగతిని తెలుసుకునే నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి గురువారం కళాశాలను సందర్శించారు. వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ ఎస్.ఇ. అంకమ్మ చౌదరి, ఇ.ఇ. బి.ఎన్.ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు నిర్మాణం పనులు జరుగుతున్న తీరును వివరించారు. కార్మికులు భవన నిర్మాణంలో ఎన్ని గంటలు పాల్గొంటున్నదీ కలెక్టర్ తెలుసుకున్నారు. పెయింటింగ్, తరగతి గదుల్లో సీట్ల ఏర్పాటు పనులు, సీలింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్టు వివరించారు. విద్యుదీకరణ, వైరింగ్, తాగునీటి పైప్‌లైన్లు, ఆడియో వీడియో పరికరాల ఏర్పాటు వంటి అంశాలపైన కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, హాస్టల్ బ్లాక్‌ల నిర్మాణం గడువులోగా పూర్తిచేస్తామని ఎస్.ఇ., ఇ.ఇ.లు వివరించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదుల్లో జరుగుతున్న ఫర్నిచర్ ఏర్పాటు, ల్యాబ్‌ల పనులను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల వరకు రోడ్డు నిర్మాణంపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు రూపొందిస్తున్నట్టు ఇ.ఇ. ప్రసాద్ తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మలీల, వైద్య కళాశాలకు చెందిన పలువురు వైద్యులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

**శరవేగంగా సిద్ధమవుతున్న వైద్య కళాశాల**

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్న తరుణంలో ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒకవైపు గోడలకు పెయింటింగ్ పనులు, మరోవైపు భవనం లోపల అవసరమైన ఇంటీరియర్ పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. జూలై 15వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులను మోహరించి పనులు చేపడుతున్నట్టు ఇ.ఇ. బి.ఎన్.ప్రసాద్ తెలిపారు.

# 24న అనకాపల్లిలో జిల్లా యువ ఉత్సవ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో ఈ నెల 24న అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'యువ ఉత్సవ్-ఇండియాఏ2047' జరగనుందని ఎన్‌వైకే జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. యువశక్తి పెంపుదలలో భాగంగా యువ ఉత్సవ్-2023 పేరున జిల్లా స్థాయిలో డిబేట్, యువ కళాకారులు, యువ రచయితలు, ఫోటోగ్రఫీ, సాంస్కృతిక, సంప్రదాయక వారసత్వ ప్రదర్శనల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం, బానిసత్వం వలస వాద మనస్తత్వాలను తొలగించడం, వారసత్వం, ఐక్యత, సంఘీభావం, పౌరులలో కర్తవ్య భావం ('పంచ-ప్రాణాలు'-ఐదు సంకల్పాలు) ప్రధాన అంశాలుగా పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో ఎన్‌వైకేకు అనుబంధంగా ఉన్న యూత్ వాలంటీర్లు, యూత్ క్లబ్ సభ్యులు, విదార్థులు పాల్గొనవచ్చన్నారు. జిల్లా స్థాయి విజేతలు ఆగస్టు నుండి సెప్టెంబర్ 2023 వరకు రాష్ట్ర రాజధానిలో జరగనున్న రాష్ట్ర స్థాయి యువ ఉత్సవ్‌లో, రాష్ట్ర స్థాయి విజేతలు 2023 అక్టోబర్ 3 / 4 వ వారంలో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి యువ ఉత్సవ్‌లో పాల్గొంటారని ఆయన చెప్పారు. జిల్లాల పునర్విభజన అనంతరం తొలిసారిగా అనకాపల్లిలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2023 పోటీల్లో యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్లు, వక్తలు, సంప్రదాయ కళాకారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోటీలకు 15 నుండి 29 సంవత్సరాల వయస్సు అర్హత ఉండాలన్నారు. వివరాలకు 8074605109 మొబైల్ నెంబర్ను సంప్రదించాలన్నారు. యువతకు దేశ చరిత్ర, విభిన్న సంస్కృతులు, సుసంపన్నమైన వారసత్వం, సంప్రదాయాలు మొదలగు అంశాలపై జిల్లా వ్యాప్తంగా ఎన్‌వైకే ప్రచార కార్యక్రమాలు నిర్వహించనుందని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి లోక్‌సభ సభ్యురాలు భీశెట్టి వెంకటసత్యవతి యువ ఉత్సవ్-2003 బ్రోచర్‌ను తన కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఎన్‌వైకే జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.) తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన పర్యవేక్షక ఇంజనీరు



విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లొ వివిధ నిదులతో చేపడుతున్న అభివృద్ధి పనులు పరిశీలించుటకు గాను పర్యవేక్షక ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక శాఖ విశాఖపట్నం శ్రీ. కె. రాజారావు గారు విచ్చేసి మధుపాడ హెడ్ వాటర్ వర్క్స్ ను సందర్శించి మోటార్స్ ను పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బంది కి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది అనంతరం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లొ చేపడుతున్న అర్బన్ హెల్త్ క్లినిక్లు, గారిబేజీ ట్రాన్సట్ స్టేషన్స్, గడప గడపకు మనప్రభుత్వం, డెవలప్మెంట్ అఫ్ పెద్ద చెరువు మరియు 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న మంచినీటి ట్యాంకులు పనులను సంబందిత అధికారులతో పరిశీలించియున్నారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అబివృద్ధి పనులు యొక్క టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తి చేయవలసినదిగా సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసియున్నారు మరియు మంచినీటి సరఫరా పధకములు యొక్క పనులు త్వరితగతిన పూర్తి చెయవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేసియున్నారు. పర్యవేక్షక ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక శాఖ విశాఖపట్నం శ్రీ. కె. రాజారావు వారితో శ్రీ కె.శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీర్, డి ఇ ఇ శ్రీ. ఎస్. అప్పారావు మరియు సహాయక ఇంజనీర్లు, పాల్గొనడం జరిగింది.

# డ్రిప్ ఫిట్టర్లకు శిక్షణ



**విజయనగరం :** డ్రిప్ యూనిట్లు, స్ప్రింక్లర్ సెట్లు అమర్చుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి స్వయం ఉపాధి నిమిత్తం నిరుద్యోగ యువతకు ఫిట్టింగ్ పై ఎ.పి.ఎం.ఐ.పి. ఆధ్వర్యం లో ఒక రోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించినారు. ఫిట్టర్ల కొరత ఉన్నందున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా క్షేత్ర స్థాయిలో రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని ఎ.పి. ఎం.ఐ.పి. పధకసంచాలకులు వారు తెలిపారు. సూక్ష్మ నీటి పారుదల పథకం విజయనగరం వారి కార్యాలయం లో ఆసక్తి ఉన్న ఫిట్టర్లకు ఎ.పి.ఎం.ఐ.పి. పధకసంచాలకులు/ జిల్లా సూక్ష్మ నీటి పారుదల అధికారి, పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు తదితరులు విషయ పరిజ్ఞానంతో పాటు ఫిట్టింగ్ పై ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చినారు. శిక్షణా కార్యక్రమం అన0తరం జమ్ము నారాయణ పురం నందు అమర్చిన డ్రిప్ యూనిట్ల పరికరాల అమరిక పై క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చినారు. రాష్ట్ర ప్రభుత్వం 90% రాయితీతో బిందు సేద్య పరికరాలను మరియు 55% రాయితీతో తుంపర్ల సేద్య పరికరాలను అందిస్తోందని తెలిపారు. గత ఏడాది జిల్లాలో 891.14 హెక్టార్లకు సూక్ష్మ సేద్య పరికరాలు మంజూరు చేయగా ఈ సంవత్సమునకు 1200 హెక్టార్ల లక్ష్యంతో యూనిట్ల మంజూరు కార్యక్రమం ప్రారంభించినారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి చెప్పారు. కశింకోట మండలంలో తేగాడ గ్రామంలో సచివాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం సందర్శించారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు చేరువయ్యేలా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ సచివాలయంలో ఉద్యోగుల హాజరు దస్త్రాలను ఆమె పరిశీలించారు. గత ఏడాది నుంచి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల వివరాలు ఆమె అడిగి తెలుసుకున్నారు. సంబంధింత దస్త్రంపై సమీక్షించారు. సచివాలయంలో నమోదవుతున్న అర్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు తక్షణమే జారీ చేయడానికి సిద్ధం చేసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలు అందుతున్నాయా లేదా విచారించాలని సూచించారు. ఏనుగుతుని గ్రామంలో రీసర్వే పనులని పరీక్షించారు. రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నంలోని తురకబడి వెనుక గల ఖాళీ స్థలంలో గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్తవీధికి చెందిన గూడపు మల్లేశ్వరరావు(30) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు తస్థానికులు తెలిపారు. కలాసి పని చేసే మల్లేశ్వరరావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## గౌరీపట్నం రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ పంటకు సంబంధించి విత్తనాల పంపిణీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** గౌరీపట్నం గ్రామ రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ పంటకు సంబంధించి వరి విత్తనాలును గౌరీపట్నం రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ వంటకు బాపు నాయుడు, గ్రామ సర్పంచ్ లక్ష్మీ చంద్ర రావు, ఎం పి టి సి మంగ జగన్నాధ రావు చేతుల మీదుగా రైతులకు సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ వంటాకు బాపు నాయుడు మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు సంబంధించి 150 RGL వరి, సాంబ మాసురి 30,సొన మసురి23 , మరియు ఇంద్ర 14 విత్తన బస్తాలను సరఫరా చేయడం జరిగింది అని, విత్తనాలు తీసుకున్న రైతులు ప్రతి ఒక్కరూ మొలక శాతం కట్టాలి అని సూచించారు. ఇందులో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు బాపు నాయుడు ,గ్రామ సర్పంచ్ లక్ష్మీ చంద్ర రావు, ఎం పి టి సి మంగ జగన్నాధ రావు , సెక్రెటరీ ఎస్. వి .ఆర్ కె. పట్నాయక్ వార్డు మెంబర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## వరాహవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ జగన్నాథుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా స్థానిక ఇంద్రధ్యుమ్నా హాలులో కొలువైన శ్రీ జగన్నాథ స్వామి గురువారం వరహావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారి నవరాత్రి ఉత్సవాలు స్థానిక గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్ర ద్యు మ్న హాల్లో ఘనంగా జరుగుతున్నాయి. సుభద్ర బలబద్ర సమేత జగన్నాధుని కి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

# చిరంజీవి మాట వినండి: పవన్ కు రోజా సలహా

జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై ఏపీ మంత్రి రోజా సెటైర్లు వేశారు. ఒక రోజు ముఖ్యమంత్రిని అవుతానని అంటారని, మరో రోజు ఎమ్మెల్యే అవుతానని చెపుతారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలను తిట్టడానికే పార్టీని పెట్టారా? అని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టును పవన్ చదువుతున్నారని... చంద్రబాబు వాడుకుని వదిలేస్తారని చెప్పారు. చంద్రబాబును నమ్మొద్దని 2013లోనే మీ అన్నయ్య చిరంజీవి చెప్పారని అన్నారు. చంద్రబాబు చెప్పింది వినొద్దని, చిరంజీవి చెప్పింది వినాలని హితవు పలికారు.

చంద్రబాబు స్క్రిప్ట్ ను చదువుతూ పవన్ అందరి దృష్టిలో విలన్ అయ్యారని చెప్పారు. అందరూ గుంపుగా రాకపోతే 2024లో జగన్ మళ్లీ సీఎం అవుతారని పవన్ అన్నారని... గుంపుగా వచ్చినా, ఎవరికి వారు సింగిల్ గా వచ్చినా మళ్లీ జగనే సీఎం అని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఆరోగ్యం బాగోలేదంటూ జనసేన కార్యకర్తలు ట్రోల్స్ చేస్తున్నారని... మీ అంతు తేలుస్తానని హెచ్చరించారు. డెవిల్ ఈజ్ బ్యాక్ అని వార్నింగ్ ఇచ్చారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా

నోటీస్ సంఖ్య : 30235377, Dt. 07.06.2023

పని పేరు: RDSO DRG ప్రకారం BLC వ్యాగన్ కోసం ఆటోమేటిక్ ట్విస్ట్ లాక్. నం. CONTR - 9405-S/21, అంశం నం. 15, ఆల్ట్ నం. 7 లేదా తాజాది. పరిమాణం : 600 సంఖ్యలు. తనిఖీ ద్వారా : RDSO.

గమనిక : లోపల సరఫరా చేయవలసిన మెటీరియల్ 45 రోజులు.

టెండర్ తెరిచే తేదీ మరియు సమయం: 15.00 గంటలకు. 10.07.2023న.

పూర్తి వివరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్ వాల్తేయిర్

PR-285/O/23-24


# కామ్రేడ్ వై.మాకిరెడ్డి సంస్మరణ సభ



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామంలో కామ్రేడ్ వై.మాకిరెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాకిరెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్ధాంతములకు కట్టుబడి ఎన్నో భూపోరాటాలు, బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించి ఉద్యమాలలో పాల్గని కొంతకాలం పార్టీకి దూరంగా ఉండి కమ్యూనిస్టుల ఎర్రజెండా భావజాలం తో కొన ఊపిరి వరకు పనిచేస్తూ భారత రాజ్యాంగం చట్టాలను తెలుసుకొని చదివితే అందరికీ న్యాయం చేయగలుతామనే సంకల్పంతో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర నాయకత్వం పనిచేస్తూ ఉమ్మడి విశాఖజిల్లా మారుమూల గ్రామాల్లో అనేకమైన ప్రజాసమస్యలపైన భూసమస్యలపైన సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేవారన్నారు. ఆయన ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాధారణ మనిషిగా చివరి క్షణం ప్రజల ఉద్యమాలతో మమేకమై జీవించారని సిపిఐ సీనియర్ నాయకులు రావుజగ్గారావు, సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలు నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సభ్యులు తదితరులు కొనియాడారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న వక్తలు అందరూ కుటుంబ సభ్యులకు, బంధువులకు శ్రేయోభిలాషులకు ప్రగాఢమైన సంతర్పణ తెలియజేశారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శవయాత్ర



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో అనుమతులు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు, అధిక ఫీజు వసూలు మరియు అక్రమంగా వసతి గృహాలను నడుపుతున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ వినూత్న రీతిలో శాంతియుతంగా నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారి శవయాత్రను పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించే అడ్డుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి ఉమ్మిడి నితిన్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ కబంధహస్తాలలో విద్యార్థుల భావి భవిష్యత్తులు నాశనం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోంది అన్నారు. రాష్ట్రంలో పలు ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలు అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలలో తరగతులు నిర్వహిస్తున్నారని ఒలంపియాడ్ , టాలెంట్ టెస్ట్ , సూపర్ టెక్నో పేర్లతో ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి త్రొక్కుతూ ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలను గుర్తింపును రద్దు చేయాలని లేనిపక్షంలో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమాలను కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి సాయికుమార్ , జిల్లా కన్వీనర్ రాజు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నితిన్ , సతీష్ , ఎల్లాజీ మరియు పెద్ద ఎత్తున ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుల ఆగ్రహాన్ని చూసి వెనక్కి వెళ్లిన అధికారులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను లెక్కించడానికి వచ్చిన అధికారులను తుమ్మపాల తెలుగుదేశం పార్టీ నేత,మాజీ సర్పంచ్ కర్రి బాబీ, రైతు సంఘాల నాయకులు బాలకృష్ణ, కర్రి అప్పారావు రైతులు కార్మికులు అడ్డుకున్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ అండతోనే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి కుట్ర పన్నారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ షుగర్ ఫ్యాక్టరీ కోసం 35కోట్ల రూపాయిలను తీసుకువస్తే మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏకంగా షుగర్ ఫ్యాక్టరీనీ అమ్మకానికి లెక్కలు కట్టిస్తున్నారని అన్నారు. ఎవరైనా షుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే తరిమికొడతామని హెచ్చరించారు. వైకాపా నాయకులు షుగర్ ఫ్యాక్టరీ నిర్వీర్యం చేసి వారే బినామీ లతో టెండర్లు వేయించి షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం లిక్విడేషన్ కి కూడ ఉత్తర్వులు మంజూరు చేయడం దారుణం అని అన్నారు. 2019 లో నెహ్రూ చౌక్ జంక్షన్ లో తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీనీ ఆధునికరిస్తామని జగన్ మోహన్ రెడ్డి హామి ఇచ్చారాని కానీ ఇప్పుడు ఏకంగా షుగర్ ఫ్యాక్టరీనే అమ్మేస్తున్నారు వారు అన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు విఆర్ఎస్ తీసుకున్న కార్మికులకు బకాయిలు చెల్లించకుండా లిక్విడేషన్ అధికారులు ఫ్యాక్టరీ విలువలను ఎలా లెక్క కడతారని కార్మిక సంఘం నేత ఏవి నూకేశ్వరరావు ప్రశ్నించారు . రైతులు కార్మికులు ఆగ్రహాన్ని చూసిన ఆస్తులు లెక్క కట్టడానికి వచ్చిన వారు వెనక్కి వెళ్లిపోయారు.కార్యక్రమంలో రైతులు, రైతు సంఘాల నాయకులు ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బయో ఇథనాల్ తయారీ ప్లాంట్ నిర్మాణ పనులను వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం



తిరుపతి పార్లమెంట్ పరిధి సర్వేపల్లి నియోజకవర్గం ఇండస్ట్రియల్ పార్కులో రూ.610 కోట్ల పెట్టుబడితో 1000 మందికి ఉద్యోగాలు రోజుకు 500 కిలోలీటర్ల బయో ఇథనాల్ తయారీ ఉప ఉత్పత్తిగా ఏడాదికి 64వేల టన్నుల కార్బన్ డయాక్సైడ్, 4వేల టన్నుల డ్రైడ్ డిస్టిలరీ గ్రెయిన్స్ లక్ష్యంగా "క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" నిర్మించ తలపెట్టిన బయో ఇథనాల్ తయారీ ప్లాంటు నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఈ బయో ఇథనాల్ ప్లాంట్ వలన పరిసర ప్రాంతాల లోని రెండు జిల్లాల రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి అన్నారు. ముఖ్యంగా విరిగిన బియ్యం, రంగు మారిన బియ్యం, పాడైపోయిన బియ్యం నుంచి బయో ఇథనాల్ తయారీ చేస్తారని ఆయన అన్నారు.

వరిని సాగుచేస్తున్న రైతులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని అలాగే మొక్కజొన్నను వినియోగించుకుని రోజుకు మరో 160 కిలోలీటర్ల డిస్టలరీ తయారీ బై ప్రొడక్ట్‌గా డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్ తయారీ చేస్తారని ఆయన అన్నారు. ఈ ప్లాంట్ త్వరితగతిన పూర్తయి రైతులకు అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

నెల్లూరు జిల్లాలోనే రూ. 315 కోట్లతో విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల కెపాసిటీతో ఈ ప్లాంట్ నెలకొల్పానున్నారు. దీనివల్ల 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ ప్రాజెక్టు కూడా మరో 18 నెలల్లో అందుబాటులోకి వస్తుందని తెలియజేసారు.

అలాగే రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల టన్నుల కెపాసిటీతో తిరుపతి జిల్లాలో కాంటినెంటల్ కాఫీ కూడా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారని ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు.

"క్రిబ్ కో" స్థాపనకు అనుమతులు పొందేందుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కేంద్ర మంత్రి భగవంత్ ఖుభా మరియు సహచర ఎంపిలకు, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ధన్యవాదములు తెలియజేసారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

ఈ-వేలం ప్రకటన నెం. బిజెడ్‌ఎ-04-2022-23

తేది : 20.06.2023

PUB/0682

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ వారు వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా 18 సంవత్సరముల వయస్సు పై బడిన భారత పౌరుల నుండి మరియు కంపెనీలు, ఫర్ముల నుండి ఎస్ఎల్ఆర్ లీజింగ్ కాంట్రాక్టులు, పార్కింగ్ స్టాండ్‌లు & ఎస్ఎఫ్ఆర్ కాంట్రాక్టులు ప్రదానం చేయుట కొరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు. ఈ-వేలం షెడ్యూలు దిగువ ఇవ్వబడినది. ఈ వేలంలో ఒసగబడు ఆస్తుల వివరములు ఐఆర్ఈపీఎస్ వెబ్‌సైట్ యందు చూడవచ్చును.

| కాంట్రాక్టు తరహా | వేలం యందు ఒసగబడు లాట్‌ల సంఖ్య | వేలం షెడ్యూల్ తేది మరియు తెరచు సమయం |
|---|---|---|
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | Train No 12078 - (FSLR1) | 26/06/2023 గం. 11.00లకు |
| | Train No 17250 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17282 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17255- (FSLR1), (FSLR2) | |
| | Train No 17208 - (FSLR1), (RSLR1) | |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | Train No 12743 - (FSLR1) | 27/06/2023 గం. 11.00లకు |
| | Train No 12744 - (FSLR1) | |
| | Train No 12787 - (FSLR1), (RSLR1) | |
| | Train No 22702 - (FSLR1) | |
| | Train No 17221- (FSLR1) | |
| | Train No 17211- (FSLR2) | |
| | Train No 12709- (FSLR1) | |
| | Train No 17330-(FSLR1), (RSLR1) | |
| | Train No 17231- (FSLR1), (RSLR1) | |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | Train No 12711- (FSLR2), (RSLR1) | 28/06/2023 గం. 11.00లకు |
| | Train No 12713- (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 12718- (FSLR1), (FSLR2) | |
| | Train No 12749- (FSLR1), (RSLR1) | |
| | Train No 17225- (FSLR1), (FSLR2), (RSLR1) | |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | Train No 17215- (FSLR1) | 29/06/2023 గం. 11.00లకు |
| | Train No 17219- (FSLR1), (RSLR1) | |
| | Train No 17247 - (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17210- (FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 17644 -(FSLR1), (FSLR2), (RSLR1) | |
| | Train No 12737-(FSLR2) | |
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | 05 పార్కింగ్ స్టాండ్‌లు అనగా చిలకలపూడి-జి4 డబ్ల్యు, పిఠాపురం-జి2డబ్ల్యు, అత్తిలి-జి2డబ్ల్యు, పవర్‌పేట-జి2 డబ్ల్యు, భీమవరం జంక్షన్ పటమటి వైపు పి2డబ్ల్యు | 30/06/2023 గం. 11.00లకు |
| ఎస్ఎఫ్ఆర్ | దిగువ తెలిపిన స్టేషన్ల వద్ద లభ్యమగు పబ్లిక్ అనౌన్స్‌మెంట్ విధానంలో వాణిజ్య ప్రకటనలు (ప్లేయింగ్ ఆఫ్ జింగిల్స్) నిర్వహించు కాంట్రాక్టు : రాజమండ్రి, తెనాలి, నెల్లూరు, ఒంగోలు, సామర్లకోట జంక్షన్, గూడూరు, ఏలూరు, భీమవరం టౌన్, కాకినాడ టౌన్, చీరాల, అనకాపల్లి, తుని, తాడేపల్లిగూడెం, నర్సాపూర్, భీమవరం జంక్షన్, గుడివాడ, అన్నవరం, నిడదవోలు, కాకినాడ పోర్టు. | 01/07/2023 గం. 10.00లకు |
| | రైలు నెం : 12714/13 BZA-SC-BZA శాతవాహన ఎక్స్‌ప్రెస్ | |
| | రైలు నెం : 17210/09/17235/36 CCT-SBC-CCT,SBC-NCJ-SBC శేషాద్రి ఎక్స్‌ప్రెస్ | |
| | రైలు నెం : 17211/12 MTM-YPR-MTM కొండవీడు ఎక్స్‌ప్రెస్ | |
| | రైలు నెం. 17255/56/12787/88/17231/32 NS-LPI-NS, NS-NSL-NS, NS-NSL- నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్. | |
| | రైలు నెం : 17225/26 BZA-UBL-BZA అమరావతి ఎక్స్‌ప్రెస్. | |

1. ఈ-టెండరులో పాల్గొను వారు డిజిటల్ సిగ్నేచర్ పొంది ఉండుట బాధ్యతగా భావించవలెను.
2. బిడ్డరు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు కరెంట్ అకౌంట్ కల్గి యుండి ఐఆర్ఈపీఎస్‌లోని ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌కు అనుసంధానం చేయవలెను.
3. ఈ-వేలం కొరకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. మరియు భారతీయ రైల్వేల యొక్క ఏదైనా రైల్వే డివిజన్ యందు ఏ వేలంలోనైనా పాల్గొనుటకు భౌగోళిక అడ్డంకులు ఉండవు.
4. ఈ-ఆక్షన్‌కు తేదీలు టైమ్ స్లాట్‌లు పైన లభించు విధంగా ఈ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్ ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు యందు (www.ireps.gov.in) యందు కలవు. దయచేసి గమనించి తదనుగుణంగా వేలం యందు పాల్గొనవలెను.

ఈ-వేలం సందర్భంగా ఐఆర్ఈపీఎస్ పోర్టల్ యందు ఏవైనా ఆటంకములు తలెత్తినచో రైల్వే అధికార యంత్రాంగం బాధ్యత వహించదు. ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు (www.ireps.gov.in) యందు హోం పేజిలో ఎడమ నేవిగేషన్ బార్ వద్ద లభించు లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మ్యాన్యువల్‌ను చదివి బిడ్డర్లు అర్థం చేసుకొని ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A0957 ఎస్ఆర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


# పుణేలోని రంజంగాస్ తయారీ యూనిట్ కు ఐఎస్ఐ సర్టిఫికేషన్ సాధించిన ప్రపంచ నెంబర్ వన్

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): భారతీయ ఉపకరణాల పరిశ్రమలో అగ్రగామి సంస్థగా పేరు తెచ్చుకుని వినియోగదారులకు అత్యుత్తమ ఉత్పత్తులను అందిస్తోంది హయర్ అప్లయన్సెస్ ఇండియా. హెూమ్ అప్లయన్సెస్ లో గ్లోబల్ లీడర్ గా మరియు 14 ఏళ్ల పాటు మేజర్ అప్లయెన్సెస్లో ప్రపంచ నంబర్ 1 బ్రాండ్ గా పేరు తెచ్చుకుంది. ఇప్పటికీ ఎన్నో ఉపయోగకరమైన ఉత్పత్తులను అందించిన హాయర్... తన పోర్ట్ ఫోలియోను ఎప్పటికప్పుడు మరింత బలోపేతం చేసుకుంది. ఇప్పుడు రంజంగాన్ లోని ఫ్రీజర్ తయారీ యూనిట్ - పుణే ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఐ సర్టిఫికేషన్ ను పొందడం . ద్వారా మరో 'ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ సర్టిఫికేషన్ ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (%దీ×ూ%) జారీ చేస్తుంది. హయర్ సంస్థ అందించే ఉత్పత్తులు భద్రత, మన్నిక మరియు పనితీరు యొక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని ఈ సంస్థ ధృవీకరిస్తుంది. వినియోగదారులు హయర్ సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని ఈ సర్టిఫికేషన్ నిర్ధారిస్తుంది..

ఐఎస్ఐ సర్టిఫికేషన్ వచ్చిన సందర్భంగా హయర్ ఇండియా అధ్యక్షులు ఎన్.ఎస్.సతీష్ తన

సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. "పుణేలో ఉన్న రంజంగావ్ లో ఉన్న మా తయారీ

యూనిట్కు ఐఎస్ఐ సర్టిఫికేషన్ రావడం మాకు గర్వకారణం. ఈ విజయం అధిక నాణ్యత అందించాలనే మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వినియోగదారుల అవసరాలు మరియు అంచనాలకు అనుగుణంగా ఉండే ఉపకరణాలు. ధృవీకరణ భద్రత, మన్నిక మరియు పనితీరు పట్ల హయర్ యొక్క అంకితభావాన్ని బలపరుస్తుంది. అదే సమయంలో పరిశ్రమలోని అత్యున్నత ప్రమాణాలకు మా కట్టుబడి ఉండడాన్ని ఉదాహరిస్తుంది" అని అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ డీప్ ఫ్రీజర్ బ్రాండ్ గా ఉంది హయర్ సమర్థవంతమైన, పర్యావరణ.. అనుకూలమైన, వినూత్నమైన ఉత్పత్తులను పరిచయం చేయడం ద్వారా హయర్ తమ వినియోగదారుల జీవితాలను సులభతరం చేయడం కొనసాగిస్తోంది.

# జులై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): వచ్చే జూలై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష పథకం అనే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది ఈ పథకంనకు సంబంధించి బుధవారం అమరావతిలో సీఎం జగన్ నేతృత్వంలో ఎమ్మెల్యేలతో సమావేశం జరిగిందని దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ నగరంలో గురువారం సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తరహాలో కొత్త కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అందాలనే ఉద్దేశ్యంతో వలంటీర్లు ఇళ్లకు వెళ్లి వారి రిక్వైర్మెంట్(ధ్రువీకరణ పత్రాలను) యాప్లో నమోదు చేస్తారని తెలిపారు. వారి ఫిర్యాదులను నమోదు చేసి మెగా మేళా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను వర్తింపచేస్తారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో అమలు అవుతుందని, జులై1నుండి నెల రోజుల పాటు ఇంటింటి సర్వే జరుపుతారన్నారు. అర్హత లేకపోతే వారికి కారణాలను వివరిస్తామని, ప్రజలు వారికి సమస్యలు తెలియజేయాలని ద్వారంపూడి కోరారు.

జనసేన అధినేత పవన్ నారా వారి వారాహి వాహనంలో జిల్లాలో తిరుగుతూ తనపై, కుటుంబ సభ్యులపై నిందారోపణలు చేస్తున్నారని, ఇదంతా చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన స్క్రిప్టు అని అన్నారు. లేని ఆరోపణలు చేసి కాకినాడకు చెడ్డ పేరు తీసుకురావద్దని జనసేనానికి సూచించారు. వ్యక్తిగత విమర్శలు కాకినాడకు ఆపాదించద్దని, పవన్ వాస్తవాలు గ్రహించి మాట్లాడాలన్నారు. తాము బియ్యం మిల్లులు ద్వారా గత%శీ% నుండి ఎగుమతులు చేస్తున్నామని, ఇక్కడ నుండి ఇతర రాష్ట్రాల వ్యాపారులు కూడా ఎగుమతులు చేస్తారన్నారు. ఏపీ నుంచి కేవలం పది శాతం ఉండగా ఇతర రాష్ట్రాల నుండి 90 శాతం బియ్యం ఎగుమతులు ఉంటాయని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండన్నారు.

కాకినాడ పోర్టో ప్రస్తుత కాలంలో 55 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి కాగా అందులో కొన్ని కంపెనీలు 13 లక్షల 40 వేల టన్నులు ఎగుమతి చేశాయని అందులో తమ కంపెనీ లక్ష 86 వేల టన్నులు మాత్రమే ఎగుమతి చేసిందన్నారు. ఇందులో తమకు కేవలం రెండు శాతం లోపు మాత్రమే ఆదాయం సమకూరుతుందని ద్వారంపూడి చెప్పారు. కాకినాడలో అక్రమాలు, అన్యాయాలు తన హయాంలో జరుగుతున్నాయని చెబుతున్న పవన్ ఉత్తమ జీవనాన్ని గడిపే సిటీలో దేశంలో కాకినాడకు నాలుగో స్థానం వచ్చిందనే సంగతిని తెలుసుకోవాలని ద్వారంపూడి చెప్పారు.

అనంతరం వైకాపాకు చెందిన నాయకులు మాట్లాడుతూ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను విమర్శించే స్థాయి జనసేన నాయకుడు పంతం నానాజీకి లేదన్నారు. కాకినాడ సిటీ, రూరల్ ప్రాంతాల్లో నాయకులుగా చలామణి అవుతున్న వారిని జనసేనాని పవన్ పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, నాయకులు ఎన్వి సాయిబాబా, రాజారపు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



అర్హులైన ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. రావి కమతం మండ లం జెడ్. కొత్తపట్నంలో గురువారం గడ పగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలు సుకున్నారు. అనంతరం ఆ సమస్యలు పరిష్కారం కోసం అధికారులకు సూచించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలకు అతీ తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అంద జేయడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే పాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్రెడ్డికే దక్కుతుంద న్నారు. ప్రభుత్వ అమల పరుస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి లక్ష నుంచి రెండు లక్షల వరకు వివధ పథకాలు ద్వారా అందుతున్నాయన్నారు. పిల్లల చదువుల విషయానికొస్తే వారు ఎంతవరకు చదువు కున్నా మొత్తం ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రైతులకు పంటల సాగు చేసుకునేందుకు ఏడాదికి 13500 రూపాయలు ఇస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్మోహన్రెడ్డికి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా రాజు, మండల సచివాలయం కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, అధికారులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


విశాఖ సమాచారమ్

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179

## కూర్మావతారంలో జగన్నాథుడు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బలభద్ర, సుభద్ర సమేతుడైన జగన్నాథుడు గురువారం భక్తులకు కూర్మావతారంలో దర్శనమిచ్చాడు. జగన్నాథ ఉత్సవాల్లో భాగంగా టర్నల్ చౌల్ట్రీ వద్ద స్వామి దర్శనానికి భక్తులు తండోపతండాలు విచ్చేశారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ మార్పు వలన సాధారణంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తి తో పాటు దోమలు వృద్ధి చెందుతాయని, వాటి నివారణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, పూల కుండీలు, నీటి తొట్టిలోని నీరు, కొబ్బరి బోండాలు, ఖాళీ సీసాలు, ఫ్రిజ్ వెనక భాగాన నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమ తెరలు ఉపయోగించాలని, పరిసరాలు పొడిగా ఉండే విధంగా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు. అలాగే నగరంలోని మలేరియా సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులు, వాలంటీర్ల సహకారంతో సీజనల్ వ్యాధులపై సర్వే చేపట్టి ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. కాలువలోని మురుగు నీరు నిలవ లేకుండా పారిశుద్ధ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించామన్నారు. దోమల నివారణకు కాలువలలో దోమల నివారణ మందు పిచికారి చేయడంతో పాటు ఫాగింగ్ చేయాలని, ఈ ఏడాది డెంగ్యూ కేసుల నమోదు శాతం ఉండరాదని తెలిపారు.




## విశాఖ ఎంపీగా ఎంవీవీ చేసింది భూ కబ్జాలు అక్రమాలు : పీతల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో అత్యంత కీలకమైన నగరం, కాబోయే ఆంధ్రప్రదేశ్ రాజధాని విశాఖపట్నంకు లోక్ సభకు ప్రాతినిధ్యం వహిస్తూ ఎం వి వి సత్యనారాయణ విశాఖకు చెప్పుకోదగ్గ ఒక్క ప్రాజెక్టును తీసుకురాలేకపోయారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. విశాఖ ఎంపీగా ఎం వి వి చేసింది భూకబ్జాలు, అక్రమాలు, కోట్లలో అక్రమ టిడిఆర్లు పొందడం తప్ప చిరస్థాయిగా నిలిచిపోయే ఒక పని, ప్రాజెక్టు చేయలేదని అలా చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 22వ వార్డు కార్పొరేటర్ గా వార్డులో తాను చేసిన అభివృద్ధి లో సగమైనా విశాఖ లోక్ సభ పరిధిలో ఎంపీ హోదాలో ఎం వి వి చేసినట్టు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. లోక్ సభ సభ్యుడనే స్థాయిని మరిచి సాటి ఎంపీలను ప్రజా ప్రతినిధులను కుక్కలుగా పోల్చిన ఎంవివీ స్థాయి ఏమిటో విశాఖ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

**ఎంవీవీ అభివృద్ధి ఇదే**

పోతిన మల్లయ్య పాలెం ఎం వివి సిటీకి రెండువైపులా విశాలమైన రహదారులు ఏర్పడ్డాయి. విశాఖ నగరం నడిబొడ్డున చాలా రహదారులు కనీస మరమ్మత్తులు కూడా నోచుకోకపోగా నగర శివారులోని ఎంవీవీ వెంచర్ల చుట్టూ విశాలమైన తారు రోడ్ల నిర్మాణం జరిగిపోయింది. తన వెంచర్ల కోసం వేసిన ఈ రహదారుల పేరిట నగరపాలక సంస్థ నుంచి ఆయన కోట్ల రూపాయల టీడీ ఆర్ లు పొందటం మరో కుంభకోణం. ఎం వి వి సత్యనారాయణ పేదల వృద్ధుల కోసం హయగ్రీవ కి కేటాయించిన పది ఎకరాలకు పైగా విలువైన భూమిని నిబంధనలకు విరుద్ధంగా కొట్టేశారు. ఇప్పటికీ ప్రభుత్వ అనుమతులు ఏమీ లేనప్పటికీ హయగ్రీవ స్థలంలో పనులు అత్యంత వేగంగా జరిగిపోతున్నాయి. దీనితో తృప్తిపడని ఎం వి వి అత్యంత వివాదాస్పదమైన సి బి సి ఎం సి క్రైస్తవ భూములను కూడా కబ్జా చేశారు. ఈ భూమిపై హక్కులకు సంబంధించి హైకోర్టులో కేసులు పెండింగ్లో ఉండగా తన పలుకుబడితో జీవీఎంసీ నుంచి 63 కోట్ల రూపాయలకు టీడిఆర్ ను నిబంధనలకు విరుద్ధంగా పొందారు. దాని పక్కనే ఉన్న సుమారు నాలుగువేల గజాల సాంఘిక సంక్షేమ శాఖ భూమిని కబ్జా చేయగా, జిల్లా జాయింట్ కలెక్టర్ జోక్యం చేసుకొని ఆ భూమిని కాపాడారు. అదేవిధంగా తప్పుడు డాక్యుమెంట్లతో అత్యంత విలువైన భూమిని గుప్పట్లో పెట్టుకొని కొందరు బినామీ లను హక్కు దారులుగా పేర్కొంటూ 99:1 నిష్పత్తిలో అభివృద్ధి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది పెద్ద స్కామ్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా ఉన్న విజయసాయి రెడ్డి ఓ విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. ఇన్ని అక్రమాలు అన్యాయాలు కబ్జాలకు పాల్పడిన ఎంవివి సత్యనారాయణ దెయ్యాల వేదాలు వల్లించినట్టుగా ప్రకటన చేయటం హాస్యాస్పదం. ఎటువంటి అక్రమాలు లేనప్పుడు వ్యాపార రీత్యా తాను విశాఖను వదిలేస్తున్నానని ఆయన ఎందుకు పదే పదే ప్రకటిస్తున్నారు అన్న దానికి సమాధానమే లేదు.

**మావోయిస్టు ఉద్యమం చల్లారిన తర్వాత కిడ్నాపులు లేవు**

ఉత్తరాంధ్ర జిల్లాలలో మావోయిస్టు ఉద్యమం కాస్త తగ్గిన తర్వాత ప్రజాప్రతినిధుల కిడ్నాప్ లేవు. విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ తోనే కొత్త సంస్కృతి మళ్లీ ప్రారంభమైంది. ఈ కిడ్నాప్ కారణంగా తన పట్ల తన కుటుంబం పట్ల ప్రజల నుంచి రాజకీయ పార్టీల నుంచి మీడియా నుంచి ఎటువంటి సానుభూతి , సానుకూల స్పందన లేదని సత్యనారాయణ వాపోటంలో అర్థముంది. ఆయన చేసిన అక్రమాలు అన్యాయాలకు విసిగిపోయిన ప్రజలు కిడ్నాప్ పట్ల ఎటువంటి సానుభూతి వ్యక్తం చేయకపోగా పలు అనుమానాలను వెల్లిబుచ్చారు. విశాఖ మదిలో ఎం వి వి కున్న స్థానం ఇదే అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మారాల్సిన ఎంవివి అందుకు విరుద్ధంగా విశాఖ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీసే విధంగా ప్రకటన చేస్తూ ఇక్కడ వారికి మరింత దూరమయ్యారు.

**విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ఆపడం, రైల్వే జోన్ ఏర్పాట్లలో జాప్యం వంటి విషయాల్లో మీ పోరాటం ఏమిటి?**

విశాఖపట్నంని పట్టిపీడిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, రైల్వే జోన్ ఏర్పాట్లు జాప్యం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాట్లు నిర్లక్ష్యం వంటి అంశాల్లో విశాఖ ఎంపీగా ఎంవివి విఫలమయ్యారు. పార్లమెంట్లో ప్రస్తావించటం చేతకాని ఆయన కనీసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి కూడా తీసుకురాలేకపోయారు. తమ రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి కోసం తప్ప విశాఖ అభివృద్ధి కోసం ఆయన చేసింది ఏమీ లేదు. అప్పటి ఎంపీలు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి షిప్ యార్డ్ ను కాపాడారు. కొత్తవలస రైల్వే ఫ్లై ఓవర్ సాధించారు. విశాఖ ఎంపీలుగా పురందరేశ్వరి, డాక్టర్ హరిబాబులు ఎన్నో ప్రాజెక్టులను సాధించి తమ ఉనికిని చాటుకున్నారు. విశాఖ ఐఐఎం , బెల్ లో బిహెచ్ పీవీ విలీనం, కెమికల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటివన్నీ వారి హయాంలో కార్యరూపం దాల్చాయి. విశాఖ ఎంపీగా ఎంవివీ సాధించారని చెప్పుకోవడానికి ఏమీ కనిపించడం లేదు. అందుకు సిగ్గుపడాల్సింది పోయి ఇతరులపై విమర్శలు చేయడం దిగజారుడు తనమే.

**ఎంపీ నిధులపై స్వేత పత్రం విడుదల చేస్తారా**

ఎంపీగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంవివీ సత్యనారాయణ ఎంపీ నిధులతో ఏ కార్యక్రమాలు చేపట్టారు ఏ ఏ ప్రాజెక్టులు పూర్తయ్యాయో విశాఖపట్నం ప్రజలకు చెప్పగలరా.?

ఆ మేరకు ఒక శ్వేత పత్రం విడుదల చేయగలరా. ? ఒక వార్డ్ కార్పొరేటర్ గా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ పలు పోరాటాలు, ధర్నాలు చేసి పోలీసు కేసులు ఎదుర్కొని కోట్ల రూపాయల పనులు చేయించాను. వార్డులో ప్రభుత్వ స్థలాల కబ్జా కాకుండా కాపాడి పార్కులు ఏర్పాటు చేయించాను. రహదారుల నిర్మాణం పూర్తయింది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నాను. వీటిపై బహిరంగ చర్చకు సిద్ధం. ఎంపీగా విశాఖపట్నం పరిధిలోని ప్రాంతాలకు ఏమి చేశారు చెప్పాల్సిందిగా సవాల్ విసురుతున్నాను.

**విశాఖ ఎంపీ కాకముందు మీ ఆస్తులు ఎంత? ఇప్పుడు మీ ఆస్తులు ఎంత?**

తన ఫోన్ నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ నెంబర్లో ప్రజలకు ఇస్తానని విలేకరుల సమావేశంలో చెప్పిన ఎంవివీ ఎంపీ కాకముందు తన ఆస్తులు ఇప్పుడు తన ఆస్తులు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎంపీ కాకముందు తన చేతిలో ఉన్న వెంచర్లు, ఎంపీ అయ్యాక తాను చేపట్టిన రియల్ ఎస్టేట్ వెంచర్ల వివరాలు కూడా ప్రజల ముందు ఉంచాలని కోరుతున్నాం. ఎంపీ హోదా అడ్డం పెట్టుకొని కోర్టు వివాదాల్లో ఉన్న భూములు, సిట్ పరిధి లోఉన్న భూములను కాజేయ్యలేదా అని ప్రశ్నిస్తున్నాం.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆగ్రహానికి గురై దానిని మల్లించేందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విమర్శలు గుప్పించడం మాని ఇప్పటికైనా సిబిసిఎన్సి క్రైస్తవ స్థలాన్ని, హయగ్రీవ వృద్ధుల స్థలాన్ని వదిలేసి తాను కోరుకున్నట్టు హైదరాబాద్ వెళ్ళిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలా చేస్తే భూకబ్జా ఆక్రమణ ఆరోపణలు కొంతవరకైనా తగ్గుతాయి. హైదరాబాదులో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తే అక్కడ పరిణామాలు తీవ్రంగానే ఉంటాయి. విశాఖ ప్రజల మాదిరిగా అక్కడ వారు శాంతి కాముకులు కారని ఎం వివి సత్యనారాయణ గుర్తుంచుకుంటే మంచిది.


## పిఠాపురం కాలనీ సమాచారం

త్వరలో వెలువడనున్న పిఠాపురం కాలనీ సమాచారం ప్రత్యేక సంచికలో స్థానికంగా ఉన్న దుకాణదారులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హోటళ్లు, వైద్యులు, న్యాయవాదులు, ఆసుపత్రులు, పురోహితులు, దేవాలయాలు, సంగీత పాఠశాలలు తదితర వివరములు అందించబడతాయి. ఈ సమాచారం పూర్తిగా ఉచితంగా ప్రచురించబడుతుంది.

మీ సంస్థకు లేదా దుకాణానికి సంబంధించిన వివరములు నమోదు చేసుకునేందుకు వాట్సాప్ ద్వారా 7013785256 నెంబరుకు మీ వివరములు/విజిటింగ్ కార్డు పంపించండి. ఈ ప్రత్యేక సంచికలో ప్రకటనల కొరకు మరియు ప్రతీరోజు పత్రిక కొరకు సుధాకర్ సెల్: 7981904385, తులసీరామ్ : సెల్: 8186030813 నెంబర్లకు సంప్రదించండి.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక,
9-3-16, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం-530003
ఫోన్ : 9393949345





## గ్రానైట్ క్వారీ బ్లాస్టింగ్లతో ప్రజల ఆందోళన



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కాలంగా నూతనంగా ప్రారంభించిన గ్రానైట్ క్వారీ యజమానులు విచ్చలవిడిగా బ్లాస్టింగ్ జరపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో కవగుంట గ్రామపంచాయతీ పట్టాలమ్మ తల్లి గుడి సమీపంలో గల క్వారీ యజమానులు రాత్రి పగళ్ళు అన్న తేడా లేకుండా ఏకధాటిగా ప్లాస్టింగులు పేల్చడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. అదేవిధంగా రావికమతం నుంచి ఘాటి రోడ్డుకు వెళ్లే రోడ్డు మార్గం సమీపంలో ఈక్వారీ ఉండటం వలన ఈ రోడ్డు గుండా ప్రయాణం చేసే పాదచారులు, వాహన చోదకులు ఏ సమయంలో బ్లాస్టింగ్ పేలి తమపై రాళ్లు పడతాయోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతేకాకుండా ఈ క్వారీ సమీపంలో తమ గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు పూర్తిగా దుమ్ము ధూళితో భూమి, పంటలు సర్వనాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇక్కడ కొండని బ్లాస్టింగ్ చేయడం వలన సమీపంలో ఉన్న కవ్వగుంట గ్రామ ఇళ్లలో ఉన్న గిన్నెలు సైతం కింద పడటం అలాగే ఇల్లులు బీటలు వారటం మొదలగు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఈ క్వారీ ప్రాంతంలో పశువులు, మేకలు మొదలగు మూగజీవులు మేత కొరకు వెళ్లేవి అవి ఇప్పుడు పూర్తిగా ఆ ప్రదేశానికి వెళ్ళటానికి నిషేధంగా మారడంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా కొండపైన జీవించే పలు రకాల మూగజీవులు కోతులు, నక్కలు, మొదలగు జంతువులు ఈ బ్లాస్టింగ్లకు భయభ్రాంతులై గ్రామాలలోకి చొరబడి పంటలను సర్వనాశనం చేసే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ, అధికారులు తక్షణమే స్పందించి బ్లాస్టింగ్లను పూర్తిగా నిషేధించాలని, అలాగే ఈ క్వారీ వలన ఆయా ప్రాంత ప్రజలకు అనేక రకాల ఇబ్బందులు నెలకొన్న కారణంగా క్వారీను నిలుపుదల చేయాలని సర్పంచ్, పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన తెలిపారు.


## పాఠకులకు హెచ్చరిక

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్: 8186030813

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385





VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.